UNIVERSAL
LIBRARY
OU_204441
UNIVERSAL
LIBRARY

Osmania University Library

Accession No

ɔk should be returned on or before the date
ked below.

# హైందవ సుందరాంగుల కథలు

మొదటి భాగము.

గ్రంథకర్త:

శ్రీయుత "అయినాపురపు సుందరరామయ్య" గారు

ప్రచురణకర్త:

శ్రీయుత "నేలకంటి వేంకట భావనారాయణ" గారు

మొదటికూర్పు 1000 ప్రతులు.

వేంకటరమణ అండు కో

1936

రిజిస్టర్డు కాపీరైటు
పోస్టేజి లేదు

వెల యితరులకు 0—6—0
చందాదారులకు 0—5—0

☞ ప్రతిచోటను ఏజంట్లు కావలెను. మంచి కమీషను యివ్వఁబడును. వలయువారు జాబులద్వారా వివరములను బడయుఁడు.

నోటు:—ఇందు ప్రకటింపఁబడియుండిన గ్రంథరాజములకు పోస్టుఖర్చు మేమే భరింతుము. అందువలన పుస్తకముల వెలకు తగినసొమ్ముగాని, లేక పోస్టలు లేబిల్సుకాని పంపువారికి పుస్తకము లందఁజేయుదుము.

**వెంకట్రామ అండ్ కో**

రాజమండ్రి-తూర్పు గోదావరి.

# ప్రేమ జాబులు



(మొదటి భాగము)

ప్రేమ జాబులనుగూర్చి అనేకుల యభిప్రాయము.

సీ. తగవాడెడే వేళ ♦ మగనాలు సంసార
సమకూర్పు మేటైన ♦ యుచిత ప్రేమ
కలహించు సుతులకుం ♦ దలిదండ్రులకు మధ్య
విధిగజూపట్టుగా ♦ సధికస్నేహము
అన్యోన్యసఖ్యవైషమ్య ♦ ములు తోషాలకు సఖ్య
సొగసుగాగల్పించు ♦ తెగని ప్రేమ
మారాట మాడత్త ♦ మామ కోడండ్లయందు
నెచ్చెలుపురికొల్పు ♦ హెచ్చుప్రేమ
తే.గీ. ఐకమత్యంబు చెడిపోయి ♦ నట్టి సత్కు-
టుంబములయందు నైకమ ♦ త్యంబు మరల
నియమముగ మేకొనంగజేయు ♦ సందు ప్రేమ
చదువనొకసారి యీప్రేమ ♦ జాబులహహా!

రాజమండ్రి, తూర్పు గోదావరి.

---

# ప్రేమజాబులు

అన్నియు పద్యములు — ప్రేమజాబులు 100 పుటలు.

తల్లిదండ్రులు తమపుత్రపుత్రికలపైగల ప్రేమనుజూపుచు వ్రాసిన జాబులు వాటిజవాబులు. భార్యాభర్తలొండొరులపయిన ప్రేమాస్పదముల జూపుకొనుచు వ్రాయుజాబులు వాటికిజవాబులు. అన్నచెల్లెండ్రు నొకరిపై నొకరికి గల ప్రేమను దెల్పుకొనుచు వ్రాయుజాబులు భోగముది తన ప్రియునకు వ్రాయుజాబులు వాటికి జవాబు. పచ్చి శృంగారము, నీతి ప్రేమ భక్తితో నిండి చదువుటకు సులభశైలిని వ్రాయబడిన పద్యముచే నొప్పును క్రొత్తప్రతులే గలవు.

## —♦ జాబులవివరము ♦—

1. రాధాకృష్ణుడు 2. పాంథుడు పడతి 3. ముసలిమగడు పడుచుభార్య 4. భూమిశిస్తుకై వెడలినభర్త ఇంటివద్దనున్న భార్య 5. రాజు మంత్రి పద్మావతి 6. నగల ప్రశంస 7. చదువేరింగిన భార్యాభర్తల పరిహాసము 8. తండ్రి కూతురు 9. జమీందారగు అన్న బీదవాలగు చెల్లెలు 10. తల్లికి కూతురు వ్రాయులేఖ 11. కూతునకు తల్లి వ్రాయు జవాబు 12 ముద్దుగోపాలకృష్ణునకు భోగము బాలసరస్వతి వ్రాయులేఖ 13. బాలసరస్వతికి ముద్దుగోపాలకృష్ణుని జవాబు 14 తాలియుల్లయందలిగి పుట్టినింటికి వెడలిన భార్యకు భర్త వ్రాయులేఖ 15 తాలయుల్లయందలిగిన భర్తకు భార్య వ్రాయు జవాబు 16. పరదేశమందున్న భర్తకు భార్య వ్రాయులేఖ 17 పరదేశమందున్న భర్త భార్యకు వ్రాయు జవాబు 18 ప్రాణముగా ప్రేమించు భర్తకు భార్య వ్రాయు జాబులేఖ 19 ప్రాణసమముగా ప్రేమించు భర్త భార్యకు వ్రాయు క్షమాపణయుత్తరము 20. అనురాగరహితయగు భార్య భర్తకు వ్రాయు జాబు 21. కుటుంబయిక్యమత్యమును గూర్చి భార్యకు భర్త వ్రాయులే 23 కవివరులకు భార్యాభర్తలు 24 పుట్టినింటికి వెడలిన భార్యకు ఉద్యోగియగు భర్త వ్రాయులేఖ 25. జవాబు 26, సమాగమము 27. పట్టపరీక్ష విద్యార్థికి వానిభార్య వ్రాయులేఖ 28. జవాబులు కలవు.

వెల రు 0—8—

చర్యలనుబట్టి యయ్యది సార్థకముగాఁ బరిగణించెను. ఆతనికి నందివర్థనుఁ డనుసోదరుఁడు, బుద్ధిసాగరుఁ డనుమంత్రియు గలరు. అందు సహోదరుని సహాయముచే శత్రుభయము లేకుండగను మంత్రియొక్క బుద్ధిబలముచేఁ బ్రజల కానందము కొల్లలాగునను తనరాజ్యాంగచక్రమును నిర్విక్రపరాక్రమముతో నడుపుచుండెను. ఆతఁ డేన్నృపతిసుతను పరిణయంబాడనియ్యకొనకుండెను. కారణమేమని కొందరు ప్రశ్నింపగా నా నరేంద్రుఁడు వారల కిట్లు సమాధానమిచ్చెను. ఆర్యులారా! ఈ ప్రపంచమున జగత్కర్తచే సృజింపఁబడిన నర, కిన్నర, సుర, గరుడ, గంధర్వ, పన్నగ మున్నగుజాతుల యందు నరులకు యేగండము లేకుండిన నూరేండ్లతో వారల కాయువు చెల్లుచున్నది. అందు పదియారేండ్లు బాల్యము, పదియాఱు మొదలు ముప్పదియేండ్లవఱకు యౌవనము, ముప్పదిమొదలేఁబదివఱకు కౌమారము. ఏఁబదిమొదలాపైన వృద్ధత్వము. ఎవ్వఁడైన తనపుణ్యావశమున నూరేండ్లవఱకు బ్రతికినను దేవమానముచే మనసంవత్సరము వారలకొకదినము. మనజీవితమెంత యల్పమో యోచించుఁడు. దేవతలన్ననో యమృతభక్షకులై యుండుటచే వారికి ముదిమియును జావునులేదు. తక్కినదేవగణములవారు కూడ చిరకాలజీవులు. నరులంత తక్కువకాలము బ్రతుకువారు మరియొక జాతిలేదు. ఈనూరేండ్లలో యౌవనము కౌమారమీరెండును సంసారసౌఖ్యమునకు మూలము. అనగా యేబదియేండ్లు. ఇట్టి స్వల్ప

సుఖమునకు బరిణయమెందుకు? అట్టిసుఖమునే యర్థింతునే దేవతాగణములలోఁ జేరిన యేకాంతినాతినైనను బరిణయంబా భగవానుని యనుగ్రహము వడసి చిరంజీవిగా నుండఁ బ్రియ త్నించునని సహస్రాన్నదానము చేయుచు దైవచింతన గలవాఁడై సుఖ ముగా రాజ్యమేలుచుండెను.

ఆతఁడొకనాఁడు తన మహాంతఃపురములమేడపైగల పైఁడి బాల్కనిపై వేసవిని చల్లగాలి ననుభవించుటకుగాను నొకపందిరి మంచముపై నిండువెన్నెల నానందమును, చల్లదనము ననుభ వించుచు మనమున దేవుని ప్రార్థించుచు నిదురఁజెందెను. అతఁ డుగాఢనిద్రాసముద్రమందు స్వేచ్ఛావిహారుఁడై యుండ నొక్క యండజయాన సుందరి పుష్పాలంకృతురాలై ముఖంబున చిఱునవ్వు చెలువాడ, పాదంబున నందియలు సందడింప, నడుమున మువ్వ లొడ్డాణంబు మవ్వమెసఁగ, కేశకలాపములు సందడింప నాప ర్యంకమునకెడ నిలువంబడి యిట్లనఁబలికె. రాజేంద్రా! ఎవ్వఁ డీభూవలయంబును నొకపూల చెండువలె తనసహస్రశిరముల యందానుకొని మోయుచున్నవాఁడో అట్టి మహానుభావుఁడగు ఆదిశేషునియొక్క గారాబుకూఁతును. జ్యేష్ఠపుత్రికను. నాపేరు చంద్రప్రభ. నాకారుగురు చెల్లెండ్రుకలరు. ఇంద్రప్రభ, సూర్యప్రభ, స్వర్ణప్రభ, రత్నప్రభ, వజ్రప్రభ, మణిప్రభ యను వారలు. నేను నాగాంగనను. నీవు నన్ను కరగ్రహణ మొనరిం చుకొనుతలంపుకలదేని మాపురమునం దౌన్నత్యమునకు బేర వహించిన కాంచనప్రభ శృంగమునందుగల నాగబిలమునకుఁ

యెరు వెంతురేని సులువుగా మానాగలోకము (పాతాళము)చేర గలరు. ఎంతపేర్మిమతేకున్న నీయుద్ధమరేయివేళ నీముద్రికను మీ యొద్ద కెట్టిరుడెంచును. ఇంతవిస్తర యేల? ఇంతులలో మేల్బంతి యని పేరొందిన యీపంతిగమున మీపై కివిసరిన యీచేమంతి బంతి మరుపుపూబంతియై మీయంతరంగమున నాచ్చి నిరంత రము మిమ్ము మారశరాంత సంతాపములోనికి సిద్ధముగాతయని యొక పూబంతిని యాభూకాంతునిపైకి విసరి లెమ్ము లెమ్మని అంతుచేసి తానంత నంతరిక్షమార్గమున నెగసి పోయెను.

ఇంతలో నాభూకాంతుం డాపూబంతిదెబ్బతిని చట్టున లేచి చూచునప్పటికి యా నెలఁగుబోఁటి యొక మెఱుపుఁదీఁగవలె మింటికె గపోకుచున్నట్లు చూపట్టెను. ఆపట్టుపుట్టేఁడా పుట్టదిట్ట పట్టి పట్టఁదలంపుతోఁ బోకుపోకుమని కేకవైచి గుభాలున నాపట్టె మంచమునుండి క్రిందికి దూఁకెను. ఆచప్పుడువిని యాపుడమి పతికి కడుదప్పుగా బందుకొని యున్న నాతనితమ్ముఁడగు నంది వర్ధనుఁడు, మంత్రియగు బుద్ధిసాగరుఁడు మఱికొందఱు సేన కులా నరనాయకుని చెంగటకు చెంచిరి. ఆరాజువారలను జూచి, చూచితిరా! అల్లదే మెఱుపుతీఁగ. కాంచనపర్వత శిఖర ముపైకి వ్రాలుచున్నది యని తనహస్తమా దిక్కుగా సాచి చూపించెను. వార లాశ్చర్యముతో జూడఁజొచ్చిరి. కొంత సేపటికా మెఱపుఁదీఁగ నాగబిలమున జొచ్చినట్లు వారికిని స్పష్ట ముగా గనుపించెను. అపుడానృపాలుఁడు చపలాక్షియగు చం ద్రప్రభ వృత్తాంతం మనుజునకు నమాత్యునకు చెప్పి యీయింతి

తన్నస్సుకే విసరిన పూబంతిని చూచి వారలు నిదర్శనముగా గనిన దానికి రాజువచించిన దానికి సరిగా సరిపోయెను.

పిమ్మటనాడా నృపాలుండు నిండుకొలువున కూర్చొండి, యుండనున్న సోదరుని వద్దికను పిలిపించి యిట్లువచించెను. చూచితివి కదా రాత్రిజరిగిన సంగతి. వింటివికదా నాచెల్లియా నాగవల్లివారి చరిత్ర. ఇంకనీకటుకమున నిలువజాలను. ఆబి జ్యోతిరవతి కేలుపట్టువరకు లోకముతో బనిలేదు. ఇంతవరకు వివాహమాడనని నిశ్చయించుకొంటిని. కాని యిప్పుడాకట్టు పాటనే తెలిపిన నామెమాటనుండి తొలగిపోయినది. నాడెంద ముతివిచ్ఛలనిశీగా సచ్చపలక్ష్మిపైకి పోయినది. అదియునుగాక సర్వాయువుగల నరాంగనను పెండ్లియాడనట్టి గాని దీర్ఘాయు వుగల నాగాంగనను పెండ్లియాడనంటినా? నాగులుకూడా దేవ గణములోఁ జేరినవారలేకదా? కావున నాతలంపు ప్రకారమా వలంతి నాయింతియైన నేఁనుయ్యెడనే. ఈపూటనేనారాజ్యభార మంతయు నాతమ్ముని భుజముపై నునిచితి నెప్పటియట్లుమం త్రివర్యా! కార్యాలోచనపరుండవై రాజ్యతంత్రమును నడిపిం పవలసినది. నేఁదిరిగివచ్చెంతవరకు నారాజ్యము నాకివ్వవచ్చు నని చెప్పి తమ్మునికిని యమాత్యునకును జెప్పవలసిన రాజ్యతంత్ర నీతులను బోధించి జైపరమేశ్వరాయని కార్యసిద్ధికై కాంచన ప్రభ శిఖరాద్రిగమనోన్ముఖుండై వెడలెను.

మారాడు టనంబుల కాంచనప్రభ శిఖరమునకు చేరి యచటనున్న నాగబిలము నమస్కరించి యందు బ్రవేశింప

నుద్యమించెను. కాని యాబిలమునను బిరడావలె బిగిసియున్న గొప్పపాషాణమును గదల్పలేక వదినఱకున్న నానందము నీఱయి పోవ యాస్వప్నానందనుఁడు కుందునొంది చిఱుఱుకు డెందమువడి నదు ముకుళించి యాగనమీపమునున్న రసాలసాలముక్రిందికిఁ బోయి యచటవిశ్రమించి యిట్లు తలఁపోయఁ జొచ్చెను. హా! పరమేశ్వరా! యీశ్వరా! ఈజగత్తను రంగమునందు మనుష్యులను పాత్రలుగాఁ జేసి నీవొకసూత్రధారుండవై యాడించుచుందువు. అందువలననే నిన్ను జ్ఞానులు 'జగన్నాటక సూత్రధారుఁడ' వని పేరుపెట్టిరి. ఇందులకు నేనే యుదాహరణము. లేకున్న రాజ్యమేలుచున్న నాబోటి నరాధముఁడేమిటు నాగరాజకుమారుతును చెట్టబట్టుటేమిటి? ఎందులకీయాస కలగవలె? రాజ్యమునేల త్యజింపవలె? ఈగిరికేల నరుదెంచవలె? ఇది నీమాయగాకున్న నాయొక్క స్వతంత్రమా? కానిమ్ము నీమాయయెంతవఱకు సాగునో చూచెదను. ఇదే మొదలు రేయింబవలనక నిద్రాహారంబులు లేక నిన్ను ధ్యానించి సాక్షాత్కరింపఁజేసుకొని యాయహిరాజదుహితను చెట్టఁబట్టి తీరెద. అట్లులకాదేని ప్రాణంబులు తృణప్రాయంబుగా త్యజించెద. ఒక్కసంవత్సరము మరతు. దేవా! యిప్పుడుకదా లోకమునకు నీభక్తవాత్సల్యత వెల్లడియగుట. అని పరిపరి రీతుల నీశ్వరుని బ్రార్థించుచు నీరంబులు త్రాగుచు ఫలంబులు భక్షించుచు కటికనేల శయ్యాతలముగ నేర్పఱచుకొని, వానకు దడిసి యెండకునెండి పరిగానొక్కయేఁడు మహేశ్వరారాధన మొనరించెను.

అంత వత్సరము ముగియునప్పటికి యాతని తపస్సునకు మెచ్చి ఈశ్వరుఁడు సాక్షాత్కరింపఁ దలంచెనో యనుగతిగా సమీప పర్వతశిఖరముననుండి ఒడలెల్ల విభూతితోను. కంఠమున రుద్రాక్షమాలలతోను, శిరమున జడలతోను, చేతను త్రిశూలముతోను, మూపున దర్భాసనముతోను, నారచీరను ధరించినజడదారి యావసుంధరాధవుని సమీపించి యిట్లనియె. వత్సా లెమ్ము, లెమ్ము. నీకోర్కె ఫలించును. శంకరునానతి చొప్పున నీకడకరుదెంచితిని. నేనొక సంయమీంద్రుఁడను. సుంద్యవసువ నునామము ధరించినవాఁడను. నిన్ననిద్రలో భంగపుచ్చిన చంద్రప్రభయను నాగేంద్రనందనను నీకు బొందుపఱచెద. నేనామె జ్యేష్ఠసోదరియగు ఇంద్రప్రభను పరిణయంబొందెద. తక్కినవైదుగురిని యీనాశిష్యులలో బ్రియులగు, చంద్రవసు, విశ్వావసు ఇంద్రవసు, ధర్మవసు, ధీవసు లను వారలకుఁ గూర్చెద. మేము క్కడనే తక్కినశిష్యవర్గముతో నివాసమేర్పఱచుకొందుము; అని వారలను జూపె. అంతనాభూకాంతుఁడు సంతుష్టాంతరంగుఁడై యాజడదారి యడుగులకు బ్రణమిల్లి వానివలన దీవెనఁబొంది యాతని వెన్నంటి బయలుదేరెను.

ఋషీంద్రుఁడు రాజేంద్రుని వెంటఁబెట్టుకొని శిష్యగణముతో నా నాగబిలము చెంతకేగి యేవియోకొన్ని మంత్రములు చదివి యాబిలమునకు మూతనగనున్న పాషాణముపై నాయక్షతలను జల్లెను. వెంటనే యాపాషాణ మొకవైపునకు లేచి వారలందుప్రవేశించుటకు దగిన మార్గమొసంగెను. అంత

వారందరు మునిపుంగవుని వెంటనంటి యీసారంగముయొక్క మెట్లమార్గముగుండా పోవుచుండిరి. ఇట్లు వారలేతెంచు సోపానములయొక్క నిఱుకెలంకుల ఫలరాజములతో నిండియున్న వృక్షగణంబు విరాజిల్లుచుండెను. మధ్య మధ్య నడకాయాసమును దీర్చుకొనుటకా మెట్లులకొక ఫర్లాంగున కెడమెడముగా విశ్రాంతిమందిరము లందునిర్మింపఁబడి యుండెను. వాటియందు మంచినీటి వసతులుకలవు. పండుకొనుటకు పుష్పశయ్య లమర్పఁబడి యుండెను. చీకటిపడునప్పటికి విద్యుద్దీపములు వెలుఁగుచుండెను. కాని యదియంతయు నిర్జనప్రదేశమై యుండెను. ఆయాసము కలిగినప్పుడు విశ్రాంతిఁదీర్చుకొనుచు, ఆకలివైచినప్పుడు ఫలరాజముల ననుభవించుచు, నిద్రాదేవతావహించినపు డాసుమశయ్యలపై మేనువాల్చుచు, నిరువదియొక్క దినములకా నాగలోకమునందుగల పాతాళగంగ సరోవరప్రాంతమునకుఁ జేరిరి. అందలి నీరంబులు నిశ్చలములై నీలపురంగుతోఁ బ్రకాశించుచుండెను. అందలి తామరపుష్పములు సహస్రదళములతో తామ్రరజిత మిశ్రమరేకులతో నొప్పిఛత్రాకృతికలిగి, మంచిసువాసన లీనుచుండెను. ఆకొలనుచెంత విశ్రాంతిఁజెందుటకుగాను విశాలమైన చలువరాతిన్నియలు నిర్మింపఁబడిన వేదికలు కలవు. ఆవేదికలకు నలుతట్ల రత్నఖచితములైన వెండిస్తంభము లమర్పఁబడి వాటిపైనున్న పందిరిపైకి జాజి, విరజాజి, మల్లె, సంపెంగ మున్నగు పుష్పలతలు ప్రాకింపఁబడి యుండెను. ఆకొలనుదరియం దొకశివాలయ ముండెను.

ఆయాలయమునకు పై భాగమందు బంగారు రేకు రత్నములతో బొదుకబడి యంటింపఁబడి యుండెను. నేనునింగిని నీవునేలను నుండుట యుక్తము కాదుసుమా? రమ్ము రమ్మని భానుఁడు తన సహస్రకరములను నాపాతాళగంగలోనికిఁ బోనిచ్చి పై కెత్తు చుండెనో యనుగతిగాఁ దనకిరణము లాకొలనులోఁ బ్రకాశింపఁ జేయుచుండెను. అప్పుడు ప్రాతఃకాలమగుటచే ఋషివర్యుఁ డారాజవర్యునితోను తక్కిన శిష్యులతోను నిట్లు హెచ్చరించె ను. అల్లదే శివాలయ మియ్యదియే పాతాళగంగ మనమీగం గను స్నానమాచరించి ఈశ్వరునర్చించి బయలు దేరితిమేని మన మేగుచెంచెడికార్యమా చక్కగా ఫలించును. అదిగాక గంగా స్నానఫలము. మహేశ్వరసందర్శనఫలము రెండును సమకూడు ననఁగా వారందరుసంతసించి వల్లెయనిరి.

మౌనివర్యుని యాజ్ఞతలఁదాల్చి నృపవర్యునితో శిష్యు లందరు నాగంగయందుక్రింకి శివార్చనకై యందలి బంగారు కల్వలను గొన్నింటిని, పుణుకొని యొడ్డునకుజేరి పొడిబట్టలు ధరించి మహేశ్వరాలయముఁజొచ్చి యందున హాటకేశ్వరస్వా మిని, పాతాళదుర్గను తాముకొనివచ్చిన హేమతామరలతోఁ బూజించి పరిపరివిధంబుల నాయీశ్వరదంపతులను నుతించి యాదేవళమునకుఁ దూర్పుదిక్కునఁగల ద్వారమును దెఱచి యందు ప్రవేశించి పోవుచుండిరి.

ఆబాటయిరు గజముల వెడల్పుకలిగి తెల్లనినాపరాళ్ళచేఁ బరువంబడి యుండెను. దాని కిరువంకల ఘుమఘుమమని సువాసన లీనెఁడి పనసచెట్లును, మేముమీకాతిథ్యమిచ్చుటకు నిచ్చటనున్నవారము రండు గైకొండనుభాతిగా నమ్రతను జూపుటకై తమశిరములను వంచుకొని ననెడిగతిగ నొప్పు కప్పురపు, తెల్లచక్రికేళి, రసదాళి, అమృతపాణి మున్నఁగు నంటులు నిలువెత్తుగెలలచేతను, ప్రియాసపడనవసరములేదిదిగో మీదాహమునుఁబోఁగొట్టు తీయమామిడిపండ్లు కొనుఁడని బాఱలుసాచినట్లుగా నందుబాటగు కొమ్మలచే నలరిన చూతరాజములును, బహుప్రయాసపడి నాగకన్యకలకై పోవుచుండెనో పాంథులారా! ముందు మావద్దకొంతసేపు విశ్రమింపుడని పిల్చుచుండెనోయను తెఱఁగున నొప్పిన గుజ్జునిద్రికన్యక చెట్లును, మనుజులగు మీకును, నాగులగు నాపడుచులకును స్నేహమెట్లు కుదురునో తెలియదనువింతగా నగుచుండెననుగతి వికసించిన పుష్పగుచ్ఛములచేఁ దనరిన మల్లె, బొండుమల్లె, పారిజాత మాదిగపూల చెట్లును, నొప్పియాతెఱఁగు చక్కఁగా గనుపట్టుచుండెను. తేనెలుకారుచుండిన ననఁటుఫలములను, బంగారుబంతులవలె వ్రేలాడుచుండు రసాలఫలములును, పండ్లికిలించుకొనినరీతిని బ్రద్దలై పెద్దగేదిదూడల వ్రేలగట్టిన సవురునగొమ్మలకువ్రేలాడు పనసపండ్లనుజూచి భక్షించుటకై గుటకలు మింగుచున్న శిష్యగణమునుగని జడదారి యిట్లు వచించెను. శిష్యు

శిష్యులారా ! మీ రీ ఫలరాజములకై యాసింపకుఁడు. వీటిని మనము కనులతోఁ జూచి యానందించుటకే కాని భుజించి సంతసించుటకు కాదు. కాన ముట్టవలదని గట్టిగ శాసించెను. కాని యందులోఁ జపలస్వభావుఁ డగుశిష్యుఁడు మనసునుఁ బట్టఁజాలక నొకచూతఫలమును నారగించెను. అంత నాతఁడు లేమావిగున్నయై నాబాటపక్క నిదివఱకుండిన పాదప పంక్తిలోఁ గలసి నిలచెను. తక్కినవారలు డెందంబున భయాశ్చర్యములు కలవారై చేయునదిలేక నాచనుపనుఁబడి పోవుచుండిరి. అంతట వారు కొంతదవ్వేగునరికి వారికొక పెద్ద కోట కనుపించెను. వారాద్వారముగుండా పోవుటకు యత్నింప రెండుబలసిన పోట్టేళ్ళు మెలికలు తిరిగిన సూదివంటి కొమ్ము లతో వారినిఁ బొడవపోవుటకు నుంకింప ఋషీంద్రుఁడు తన యోగదండముతో వాటిశిరమున నొక్కపెట్టు పెట్టెను. ఆదెబ్బ కు బొబ్బలిడవలె యఱచుచు కాలుకోలఁది పఱుగెత్తెను. వారలు పిమ్మట స్వేచ్ఛగ నాకోటలోనికిఁ బ్రవేశించిరి. ఆకోటయం దంతటను చలువఱాళ్ళు పఱుపఁబడియుండెను. ద్వారబంధపు కమ్ములు తెల్లని పాలశిలతోఁ దయారు కాఁబడి యా కమ్ము లపై బంగారు తీఁగ, లతగాఁ జెక్కఁబడి యాకులు పిందెలు కాయలతోను నవరత్నములు పొదఁగబడి యుండెను. గోడ లకు పలురంగులుఁగల గాజుఱాళ్ళుకకఁబడి దగధగాయమాన గాంతు లొలవుచుండెను. ఆమర్గముయొక్క ముందరహాలు నందు వారలు ప్రవేశింపఁగానె వీరెందఱు తేఁపరో యంత

మంది నాగకన్యకలు స్వర్ణస్వమానమైన తనుచ్ఛాయ పై కెగఁ జిమ్ముఁగతి సన్నని నీలివలువలు ధరించి, కౌను సన్నముగా నుండుటకై ధరించె నను తెఱంగున మువ్వలొడ్డాణంబులుం దాల్చి, బాహువులకు రత్నయుతములైన నాగపురివంకీలునాని, గళమున ననేకరకములైన రత్నసరకులు సంతరించి పాదము లకు పాఁజేబులును, నాగులమని తెలియుటకుఁగాను శిరమున నాగస్వరమువంటి యొకస్వర్ణరత్నాభరణమును తలకొని కౌను లందు కరములుంచుకొని వీరల కట్టెదుట నిలచి యనేకరము లైన నృత్యములు సలుపుచు, వివిధగతులైన పాటలుపాడుచు, కొంతకాలము వారలను సంతోషవార్ధిని నోలలాడించి యొ క్కొకకన్యక యొక్కొకపురుషుని హస్తముఁగొని యొయ్యా రంబుగ నటనుండి వారివారి మందిరములకుఁ గొనిపోయిరి. ఇటుల పోవునప్పు డాసంయమీంద్రుఁడు రాజేంద్రునకును తక్కినశిష్యులకు నిట్లాజ్ఞాపించెను. మీర లీనాగాంగనలు చెప్పినదొప్పున సంచరించుఁడు. అనఁగా నాహార, విహార, వ్యవహారములన్నియు వారల యిష్టానుసారముగా జరుపవలె అందేమి వ్యత్యాసము కలిగినను మీకును వారలకును స్నేహ మలవడదు సరికదా తిరుగ మీరెప్పటిభూలోకమునకుఁ బోవ లసినవారగుదు రిందలి రహస్యమిది. మీపైఁగల ప్రేమచే వెల్లడించితి. నాపైన మీకర్మగతి యెట్లున్నదో యట్లు జరుగునని పచించి తనయహిరాజకన్యతో ఋషిరాజు వెడలి పోయెను. తక్కినశిష్యులుగూడ వారివారి యురగనారీమణు

లతో నిష్క్రమించిరి. ప్రజ్ఞాసాగరుఁడు తననిమిత్తమై వచ్చిన
సర్వాంగనతో నొక గదియందు ప్రవేశించెను. ఆగదియం
దొక వెండిపీటముపై నున్న తాఁ గలలో కనిన చంద్రప్రభ
విద్యుత్ప్రభవలె కనులకు మిరిమిట్లు గొల్పునటులఁ గనుపింప
నిశ్చేష్టితుఁడై యటులనే నిలువంబడెను. చంద్రప్రభ దిగ్గున
తనయాసనముననుండి డిగ్గి రాజును సమీపించి యాతనికిఁ
గైదండ యొసంగి యుచితరీతిని సత్కరించి శ్రమబాపుటకై
పన్నీట జలకమాడించి మంచిమంచి దువ్వలువలు కట్టిపెట్టి
రత్నపీఠమునఁ గూర్చుండఁబెట్టి యిట్లు వచించె. రాజపుం
గవా! నాకై యెంతకష్టపడి యీప్రాంతమునకు నరుగుదెంచి
తిరో? వహ్వా! ప్రేమయనమీయదియే. విశ్వాసమన్న మీయం
దేజనించినది. ఇట్టివాఁడ వగునీతోఁ జెట్టపట్టుకొనక కట్టడి
దప్పి రట్టుసేయుట నాయట్టి గౌరవనీయురాలగు నాగరాజు
పట్టికి చెల్లునా? అయారే! యెక్కడిభూలోకము! యెక్కడ
పాతాళలోకము. కల కల్లగాదని యెంచక చలచల్లగా దానిని
నిరసింపక, మంత్రిసామంతాదివర్గముతోఁగూడి స్వర్గసుఖదాయ
కంబైన రాజ్యంబును తృణప్రాయముగా విసర్జించి యేగతిగా
ఈ బిబ్బోకవతిని కలిపి కొంటిరో? బలారే! యెటులిట
కేగుదెంచితిరో నాకేవింతగా నున్నయది. అని పరిపరివిధం
బుల నాపన్నగ వన్నెలాడి యీమన్ను జేనిని కొనియాడియాతని
చుబుకంబు కరంబున పుణికి చిన్నిముద్దు గొనెను.

ఇంతలోఁ జంద్రప్రభ విజ్ఞానసాగరు లుండిన గదిగుమ్మముచెంగట యొక యురగాంగనచేఁ దోలుకొని రాఁబడిన ద్విజహాయశకటము నిలువఁబడి యుండెను. చంద్రప్రభ రాజునకాబండి చూపి దేవా! మనమా జోడుగుఱ్ఱములబండిపై విహారార్థమాటతోటకు వెడలుదము. మీా కచ్చట గలవింతలనుఁ జూపెద. మీాకు బాగుగా విశ్రాంతి కలుగును. అందలి మలయమారుతమువలన దారిబడలిక తగ్గుటయే కాక యాకలి దప్పిక లడగును. కనులకానందము మనసున కులాసజనించునని వచింప రాజామెతో బండియెక్కి యుద్యానవనమునకుఁ బోవుచుండెను. నాగాంగన బండి తోలుచుండెను. విజ్ఞానసాగర చంద్రప్రభ లాశకటమున నొకరిప్రక్క నొకరు కూర్చుండిరి. వార లేగుచుండ బాటకిరుప్రక్కల సన్నని తెలుపు గాగరాలను చోక్కాలనునాని, నడుమునకు పటకాలు ధరించి, శిరమున నాగసర్పాభారణమును తాల్చిన నాగకాంతలు నిలువంబడి తమకరమును శిరమునకునెత్తి జోహారులొనరించుచుండిరి. మధ్యమధ్య యీాశకటమును నాపించి చంద్రప్రభ తనపనికత్తెలు సరిగా పుష్పలతలకుఁ జేయవలసిన సంరక్షణచేయుచున్నది లేనిది పరీక్షించుచు లోటుండిన వనపాలకులను చివాట్లు పెట్టుచు వారు చేరవలసిన గమ్యస్థానము సాయంకాలము నాలుగుగంటలకు చేరిరి.

అచ్చట నలుచదరమై యెటుచూచిన పంచైంద్రగజములు నిడివి పొడగు గలిగి నావజాశ్మచే నిర్మింపఁబడిన సౌవం

చాలుఁ గచ్చుచెఱువొకటి కలదు. దానిచుట్టును గూర్చుం డుట కనువగుసోఫాతిన్నెలును,వాటిపైన మెత్తని పఱుపులుకలవు. ఆతిన్నెలకు కొద్దిదూరములో గులాబి, చామంతి ,కరవీరము, సంపెంగ, హిజ్జోటి (మన్మథబాణము) మందారము మున్నగు చిన్నిచిన్ని మొక్కలు కుండ్లయందును, విడిగ భూమియందును పాతబడి యుండెను. పుష్పములతోఁ గూడిన తీగెలతలు కొన్ని గచ్చుసోఫాతిన్నెయులపైఁ గలపందిరి పైకి ప్రాఁకి పొద రిండ్లగతిగా నుండెను. ఆవనము నచ్చటచ్చట పెద్దపెద్ద మార్బిలుస్తంభములు కలిగి వాటిపైన తలకు కూజాలను కొనిన తెలుఁగు కొన్ని స్త్రీ చిత్తరువులు' కొన్ని బాకాలూదు చుండిన తెలుఁగున బాలికావిగ్రహములు, కొన్ని ఱెక్కలు విప్పుకొని యెగురుటకు సిద్ధముగానుండిన నానాపక్షుల ప్రతి మలు, గుఱ్ఱపుముట్టెలు ఏనుఁగుతొండములు మున్నగు మృగ జాతుల శిరముల చిత్రము లమర్పఁబడి యుండెను. ఈ గచ్చు కొలనుదగ్గఱ యొక యంత్రము కలదు. ఆయంత్రము త్రిప్పిన బాలికావిగ్రహములు పాడుచు నాడుచు కూజాల నుండి బాకాలనుండి నీరు చిమ్మును. పక్షులు కూయుచు ఱెక్కలాడించుచు జలములను నోటనుండి ఱెక్కలసందునుండి చిందించును. గజహయాది శిరములాడించుచు నీటిని చిమ్మ చేయును. వృక్షశాఖగతిగా నిర్మింపఁబడిన స్తంభములపై విద్యుద్దీపపుబుడ్లు వ్రేలుచుండును. ఒకరు, ఇద్దరూఁగుటకు పీటయుయ్యెలలు, సోఫాయుయ్యెలలు, కూడ నాయుద్యానవన

మందుండెను. చిలుకలు, హంసలు, గోరువంకలు, నెమళులు మున్నగు పక్షిజాతి దుప్పి, లేడి, మున్నగు నిరుపాయకరమైన జంతువులా వనమందు వినోదార్థముగా పెంపబడుచుండెను. వీటినన్నిటిని నాగరాజనందన నృపనందనునకు జూపుచు క్రమముగ గచ్చుచెఱువుగట్టునంటియున్న సోఫాచెంతకు గొనివచ్చెను. వారలిరువురా సోఫాతిన్నెపైఁగూర్చుండి సంతోషముగా, సభాషించుకొనుచుండగా నృపునిబుద్ధిచాతుర్యము గనిపెట్టుటకై యహిరాజపట్టి ప్రేరికాకొలను చూపి చమత్కారముగ నిట్లు వచించెను.

ఉ. సారగుణాఢ్య! కర్బురపు 1 సారసముల్ సుమి, 2 సా
రసోపమా 3 సారసముల్ రుచింగొలుపు ।
ప్రజ్ఞా 4 సారసమే, చెలి ! నీదువక్త్రమా
5 సారసమానను, కన్నుఁగవ 6 సారసపత్రములే, వచస్సులో
7 సారసయుక్తమే, నడక 8 సారససామ్యము, నాభియెన్నగా
9 సారసమద్ది, లేనగవు 10 సారసమాహాహా !!! యిన్నినీకడన్
సారసముల్ చెలంగగను । సారసమొందును రెండుకల్గెడా
సారసమేమియందము । సా, రసమై, రసమెట్లు చూపెడన్.

(తాత్పర్యము) చంద్రప్రభ రాజునుద్దేశించి శ్రేష్ఠమైనగుణము కలవాఁడా! 1 బంగారపు తామరపుష్పములు 2 పాలతోసమానమగు 3 మంచినీళ్లుకల 4 కొలనుసుమీయని బల్క, నృపుడు (చంద్రప్రభతో) చెలీ! నీముఖము 5 చంద్రుఁడు, కన్నుఁగవ 6 తామరరేకులు, పలుకులు 7 అమృతతుల్యములు, నడక

8 హంసతీరు, నాభి 9 కొలను, లేనగవు 10 చంద్రికాంతి. ఆహా! ఆహా! ఆహా! యిన్ని సారసములు నీకడనుండ నొకటిరెండు సారసములుగల యీకొలనేమి శృంగారమై నీకంటె నేమియనురాగము చూపగలదని వచించెను.

చంద్రి—(నవ్వుచు) ఆర్యపుత్రా! మీకు ప్రిజ్ఞాసాగరుండను నామధేయము సార్థకమైనదే.

ప్రిజ్ఞా—చెలీ! నీకుమాత్రము చంద్రప్రిభయను పేరు తగియుండలేదా?

చంద్రి—సఖా! ప్రిజ్ఞాశబ్దమునకర్థము బుద్ధియని కలదు. సాగరమన సముద్రము. అనఁగా బుద్ధియందు సముద్రమువంటివారనిభావము. కనుకనే సారసశబ్ద మంతచక్కఁగాసమర్థించినారు. కావున మీకాపేరు కలిగినది.

ప్రిజ్ఞా—చెలీ! నీవచనంబులు నాయెడయెట్టులో నీయందును నట్టులే. ఎట్లంటివా? ప్రిభయన కాంతి. నీశరీరము చంద్రకాంతియుతమైనది కాన చంద్రప్రిభ యనిరి.

చంద్రి—దేవా! దానికేమికాని,

ఉ. రంగుగగంతులేయుచు, హా । అంగుగఁజూచుచునాడుచుం
డుసారంగముచూచితేయుదె ద। రాధిప!

ప్రిజ్ఞా—(పెదవులువిఱచుచు) చూచితియేమివింత? । సా
రంగమునేలునెన్నెడ, వి । రాజితమాముఖమెంచనెందు 2సా
రంగమె, యింద్రనీలమటు । రాజిలునాకురురాజమెన్న 3సా
రంగమె, జగ్గునిగ్గులల । రారెడు సౌష్ఠవమైనమేను 4 సా

రంగమొ, ఆలకింపమధు । రంబగునాదమొసంగువాక్కు 5 సా
రంగమొ, స్నిగ్ధమద్దముతె । అంగుచెలంగెడిచెక్కుదోయి 6 సా
రంగమొ, కల్దులేదనెఁడు । లాగుననొప్పెడుకొనుఁజూడ 7 సా
రంగమొ, యీజగత్రయిఁగ । లట్టివధూమణులందునీవు 8 సా
రంగమొ, యేగృహంబునమొ । లంగెదొదానికిఁగాంతిగూర్ప 9 సా
రంగమవౌదువందున త । లంప నిన్నుఁగనువారినెల్ల 10 సా
రంగమునెత్తియెక్కుడి శ । రావళితోవడిముంచిమెత్త 11 సా
రంగప్రభుండు, దానవెగి । రాడెడియాపురుషాళియాట 12 సా
రంగమునందురంగమటు । రంగుగఁగన్పడునద్దికాని 13 సా
రంగసునేత్ర ! వింతగుహా ! రంగుకురంగముగంతువింతయే

(తాత్పర్యము— చంద్రప్రభ రాజునుద్దేశించి రాజా! చిత్రవిచిత్రముగగంతులేయుచు, చమత్కారముగా నాడుచున్న సారంగము (జింక)ను చూచితిరాయన, రాజం దేమివింతయున్నది? ఏనుఁగులేదా, రాజహంసగతిగాఁ దనరిన నీనడకలు 2 చంద్రుఁడులేదా, పద్మముతోఁదుల్యమై ప్రకాశించు నీమోము 3 మేఘములేదా, తుమ్మెదవలె కాఱునల్లనైన నీశిరోజపంక్తి 4 బంగారములేదా, పుష్పము (అనగా రంగునబంగారమును సుకుమారమున పుష్పమును) బోలినయందమగు శరీరము 5 కోకిల లేదా, చిలుకవంటి వినుటకింపైనపలుకులు 6 కర్పూరముతునకలు లేదా నున్నగా నద్దముతెఱంగునఁ బ్రకాశించెడు చెక్కులు 7 సింహముకుందుగతిగా నున్నదో లేదో యనఁదగిన నడుము 8 రత్నము లేదా, నగయనవచ్చు నీన్నిమూడుజగములందు

గల స్త్రీలందరిలోన 9 దీపములయొక్క సమూహమెంతకాంతి నిచ్చునో యంతకాంతి నీవు వసించుగృహంబున కలుగును. నందుచే నినుఁగాంచినవారిని 10 చాపమెత్తి బాణసమూహ ముతో 11 మన్మథుఁడు మించియెత్త పూరుషు లప్పు డాడె యాట 12 ప్రసిద్ధమైన నాట్యరంగమునందు నాట్యమాడు తీరుగా 13 లేడివంటి మంచినేత్రములు కలదానా ఆ యాట వింత చమత్కారముగా నుండునుగాని జింకయాటయం దేమి వింత యున్నది యనిభావము.)

చంద్ర—మహాభాగా! నే నుపయోగించునది ఒక టే సారంగశబ్దము. తమ రాసారంగము నెన్నిరంగులుగా మార్చి నాయంగసముదాయముతోఁ బోల్చిరి. మనుజలలోఁ గూడ నిట్టి మహాపండితు లుండిరా యనుసంశయము నేటితో నాకు తీఱినది. ఈప్రకారముగా వారలు సంభాషించుకొనుచుండ నొక్క నాగాంగన యొక వెండిగిన్నెలో మధువునుఁ దెచ్చి చంద్రప్రభ కొసంగెను. అదిగొని యురగపుత్రిక రాజపు త్రునితో నిట్లు వచించెను. ఆర్యపుత్రా! యిద్దానిని స్వీక రింపుడు. ఇయ్యది మధువు, దీనినిఁ గొనుటవలన తమశరీర మందలి బడలికను పోఁగొట్టి యుత్సాహమునుఁ గొల్పి మంచి శక్తి నొసంగుననెను. అందుపై రాజనందనుఁ డతిదీనముతోఁ జెలువా! నన్నేలబలవంతపెట్టెదవు? నాకీవాసనగిట్టదు. నేనెప్పుఁ డునుఁ దాగియెఱుంగను. నన్నిందులకు క్షమింపుమనగా నహిరాజమహిత రాజేంద్రా! నాతోఁ నీకుఁ జెలిమి వలయు

నంటివా? యిద్యది స్వీకరింపుము లేదంటివా? అప్పైన నీచిత్త మనఁగా గాంచీపురాధీశుఁ డామె చుబకమంటి మచ్చకంటీ ! నే నంటరానివస్తువిద్ది. అట్టిదానిని నన్ను పానమొనర్చుమని నిర్బంధించుట నీయట్టివిజ్ఞానికిఁ దగునా? మద్యపానము మహాపాపములలోనిది యని యెఱుంగవా? అని వచింప, నామించుబోఁడి యిట్లనియె. మేము చెప్పినపని మీరు చేయకున్న మీతో మాకు సంబంధమెట్లు కుదురునని దూషణవీక్షణములాక్షితిపతిపైఁ బ్రసరింపఁజేయఁ నాతఁ డంతకంటె వింతగా జూడఁజొచ్చెను. ఆవన్నెలాడి యామధువున్నగిన్నెను క్రన్నన రాజునెత్తినివైచి యటనుండి లేచిపోయెను. వెంటనే కొందరు నాగాంగనలారాజును నెత్తికొనిపోయి చెంతనున్న కొలనులోఁ బాఱవైచిరి. ఈనాగాంగనకై మున్నీనరనాథుఁడు శంకరునిఁగూర్చి యెచట తపస్సుచేసెనో యా నాగబిలము చెంతనున్న కొలనులోఁ అందుండి యాతఁ డాతీరముచేరి తన శరీరము మూచూచుకొనఁగా తేనెవాసన కొట్టుచుండెను. ఆహా! యేమీ? యీవింత! యాదంతిగమన నన్ను త్రాగమని వచించినది తేనెకాని కల్లుకాదు. మధుశబ్దమునకు కల్లుగాక తేనెయని కలదది గ్రహింపక నెంతమోసపోతిని. అదిగాక యీ కాంతచెంతకే తెంచునపుడు ఋషీంద్రుఁ డాడిన వచనంబులుకూడా మఱచితి. ఆతఁడు పన్నగవన్నెలాండ్రు చెప్పినపని చేయవలసినది. లేకున్న మీకు ముప్పు వాటిల్లుననియె. ఆహా! విధివశము దాఁట నెవరితరము! లేకున్న చేతి

కందినఫలము కాలితో దోసుకుందునా? నాయట్టి మంద భాగ్యుఁ డీయీజగత్త్రయంబున గంచుకాగడను వెతకినను గానరాడు. దేని నిమిత్తము రాజ్యమంతయు ననుజునికిచ్చి, దేనికై యీ యరణ్యములందు శార్దూలాది మృగసంచయం బునకు వెఱఁగొందకఁ జొచ్చి, దేనికొఱకై అహర్నిశాదు లీ యరణ్యమున తపమాచరించి పడరాని యిక్కట్లుపొంది నాగ బిలము వొచ్చితి యప్పాలఁతిని, యాకప్పుఱగంధిని, యా రొుప్పులాడిని, తప్పక కలసుకొని చివఱకు ముప్పు చెందితి నాహా! యని పరిపరివిధంబుల శోకింపఁజొచ్చెను.

ఇట్లు కొంతవడి దుఃఖించి యూఱడించువారు లేనికతం బున దాని నాపుకొని యిట్లు తలంచెను. నాగకాంత చెట్ట లేకుండ రాజధాని కెట్లువెడలుదును? నాయనుజుని మోమెట్లు కందును? నాసచివునితో నెట్లు మాట్లాడుదును? పురజనుల కేమిజవాబిత్తును? ఎక్కడనాగాంగన యెక్కడనరనాయకుఁడు? తగుదునని యామగువ చెట్టకై యాసించుట "యుట్టికెగరలేని వాఁడు స్వర్గమున కెగురుట"కు యత్నించుటేకదా యని నన్నుఁజూచి నలుగురు నగుదురు. మున్ను నాయందుఁగల గౌరవమూ పోయి నగుబాటు చెందుట పూలమ్మినయూరను కట్టెలమ్ముటవంటిది. ఇట్టి నగుబాటొందు బ్రతుకుకంటె మర ణమే శరణమని యెంచి మనసార శంకరునిఁగూర్చి కడసారి ప్రార్థన మొనరించి గుభాలున నాకొలనులో దూఁకఁబోయెను.

అప్పు డాకసముసుండి యొకవాక్కీవిధముగా వినఁబడెను. రాజా! వలదు, వలదు. నీతొందరపాటింతకుఁ దెచ్చినది. నీతోనేగిన తాపసి యాతనిశిష్యులు నాగకన్నియలమాటలువిని వారిచెట్టపట్టి యెట్లుసుఖించుచుండిరో యెఱుంగవుకాఁబోలు. కానిమ్ము. మించినదానికిచింతించిన లాభములేదు. ప్రాణములు త్యజింపవలదు. మరలొకవత్సర మిచ్చోటనేమునుపటివలె శంకరునారాధించుము నిన్నాయువతి యీ స్థలమునందు కలసుకొనినిన్ను ప్రార్థించును. నీకుపదివేలేండ్లాయువు కలదు. మీకిరువురుసూనులానుమ కోమలియందెజనింతురు. నీకుమృతిలేదు. నీవుదేవగణములలోఁజేరి యాయంగనతోఁ బాతాళమునకు వెడలెదవు. నేను శంకరుఁడను. నీయిష్టదేవతమునసివచించి యంతర్ధాన మొందెను.

అంత నాభూకాంతుఁడా కాంతారమున నొకసంవత్సరము ఘోరతపమాచరించుసరికి యొకనాటియుదయమున చంద్రప్రభ నాగబిలమునుండివెలువడి కాలెందలుసందడింప కరమున కంకణంబులు గాజులుధ్వనింప మువ్వలొడ్డాణంబులేఁ గానునగాంతులుప్రసరింప నవరత్నయుతములైన హారములురమున దాండవమాడ చిఱునవ్వుమోమునదొల్కాడ నాఱేనిపాదారవిందములయందువ్రాలి యిట్లువచించె. ఆర్యపుత్రా! మీకునాయందుగలప్రేమను బరీక్షించుటకై యిచ్చిన మధువును నుజ్జగించుట ధర్మమగునా?

ప్రజ్ఞా — ఏవగించినంతమాత్రమున నన్నిటులొనరించుట న్యాయమగునా?

చంద్రి — దేవా! నాతప్పు క్షమింపుడు. అయినది అయిపోయినది. నన్ను స్వీకరించి మీదాసిగా నేలఁ గోరెదను.

ప్రజ్ఞా — మఱల నన్నెటకు ద్రోయుటకు?

చంద్రి — మహాశయా! అట్లువచింపకుఁడు. చేసిన యపరాధమునకు సిగ్గుజెంది సగముచచ్చి మీచెంతకరుదెంచిన యింతిని పరాభవించిపంపుట మీయట్టియుచితజ్ఞులకు ధర్మముకాదు. నేనుమీకునీతులుకఱపుట బృహస్పతికి బుద్ధిచెప్పుటవంటిది. మహాత్మా! మీరంగీకరింపకున్న మజ్జనకుఁడునన్ను విషముచే జంపివేయుట యథార్థము. ఇది శంకరునియానతి. మీరభయహస్తమిచ్చువఱకుమీపాదములను విడువనని నాగరాజదుహిత నరనాథునిపాదములందు వ్రాలి పడియుండెను. రాజుచిఱునవ్వుతో నామెను లేవనెత్తి మత్తకాశినీ! నాచిత్తమునందుగలకోర్కె పరిపూర్ణముగాఫలించినది. లెమ్ము మారాజధానియగు కాంచీనగరమునకేగి యచటమనకల భూభారంబువూని భూలోకసౌఖ్యములనుగొన్నియనుభవించి పదంపడి నాగలోకమునకు వెడలుదమనిపల్క వల్లెయనినానగమహిళ నరనాథునియజ్జలనుండి లేచెను. వారిద్దఱునాగరాజుపంపిన నాగరత్నమను రథముపైనధిష్టించి కాంచీపురోన్ముఖులై వెడలిరి.

కాంచీపురవాసులు ధరాధిపురాకకు సంతసించి యాసంగతి ననుజుఁడగు నందివర్ధనునకును, మంత్రియగు బుద్ధిసాగరు

నకెటింగించిరి. వారలదివిని యానందముతో నాదంపతుల నిద్దఱినెదుర్కొని, యంతఃపురమునకు గొనిపోయి రాజమర్యాదల వారికిపరిణయంబుగావించి తిరుగరాజ్యాభిషేకమొనర్చిరి. ఆనాగకన్యకామణితోనృపశిఖామణి యిర్వురుసూనులనుపడసి, పదివేలేండ్లు ప్రజారంజకముగాబాలించి నాగలోకమునకుఁ జంద్రప్రభతో వెడలి జరామరణంబులేనిదేవతాగణములలోఁజేరి సుఖించుచుండెను.

# హైందవసుందరాంగుల కథలు.

## సుందరసేన—మందారవతులు.

శ్రీమంతంబై సకలసంపదలకాటపట్టై యొకానొకకాలముందు హిందూదేశమునకు దిలకంబై యలరారిన యుజ్జయినియను నగరంబుకలదు. యాచకకోటికిఁ గల్పవృక్షముగను దీనులనుబాలింపదైవముగను, ప్రజలకు ధర్మదేవతగను నవతరించిన విక్రమార్కుని నాలవపురుషాంతమువాఁడగు ననంగసేనుఁడానగరమునేలుచుండెను. ఆతనికి సుందరసేనుడను నందనుఁడను దుండెను. ఈకేఁడందమున జయంత, వసంత, రతీకాంతుని మీరియుండుటచేఁ బెద్దలెంచి సౌందర్యాతిశయమునకుఁ దగినటుల సుందరసేనుఁడని నామమిడిరి. బుద్ధియందు బృహస్ప

తిని, విక్రమమునసీతిని వంశమూలపూరుషుండగు విక్రమార్కు
ని, బోలియుండి యిరువదివత్సరముల ప్రాయుండై యుండెను.
తండ్రి కొంతభుజభారముతగ్గించుకొనుటకో యనునట్టుల కుమా
రునకు యువరాజపట్టాభిషేకమొనర్చెను. ఈతండు రాజకీయ
విషయములందు జనకునకుఁ గుడిభుజమై చేదోడువాదోడుగ
నుండి చక్కగకార్యములు నిర్వర్తించుచుండెను.

ఇట్లాయువరాజు హాయిగా కాలము పుచ్చుచుండ
నొకనాఁడొకసేవకుడరుగెంచి యువరాజునకు నమస్కరించిదేవా!
మీదర్శనార్థమై గ్రామవాసియును రత్నవర్తకుడునునైన శం
ఖగుప్తునితనూజుఁడగు చక్రిగుప్తుడు వేచియున్నవాఁడు సెలవైన
నాతనిని లోనికిఁగొనివచ్చెదనన వల్లెయనియువరాజువచించెను.
అంత గొంతసేపటికిచక్రివర్మ లోనికిఁబ్రవేశించి యువరాజునకు
జక్కనిస్వర్ణవిగ్రహమొకటియొసంగి యిట్లువచించెను. దేవా!
నాకీవిగ్రహ ముజ్జయినీపుష్కరతటాకమున నీదులాడుచుండగా
దొరికినది. దీనిసౌందర్యమునకు, వెలనిర్ణయింపరానివిలువకు, సం
తసించి మీయట్టిరాజాంతఃపురములలోఁ బూజింపఁదగినది కాని
మాయట్టి సామాన్యసంసారులలోపల నుండుటకుఁ దాహతు లేని
దియగుటచే మాజనకుని యానతిపై యిది తమకర్పించుటకుఁ
గొనివచ్చితినని పలికెను. ఇయ్యది తమదేవతార్చనగృహమం
దొక స్వర్ణపీఠముపై నుంచి పూజించి నిత్యనైవేద్యధూపదీప
ములసమర్పింపఁజేయించగలందులకీసేవకుఁడర్థించుచున్నవాఁడు.
తరువాత మీచిత్తమన యువరాజా విగ్రహచాతుర్యమున కా

నందించి యీవిగ్రహమెత్తు కాసులనొసంగమని తనధనాగారా ధిపతికొకకమ్మ వ్రాసెను. చక్రిగుప్తుడదిచూచి స్వామీ! నాకు ధనమక్కఱలేదు. మీదయవలన మాజనకుఁడగు చక్రిగుప్తుడు రత్నవర్తకుఁడు. మీనాయనగారు హుజూరునకుఁగావలసిన రత్నములన్ని మానాయనగారియొద్దనే కొనుచుండును. ఆకా తా దయతోనాలాగున సాగనిచ్చుటయే పదికోట్లరూప్యము లొసంగినట్లు సంతసించెదనని బలికి రాజునద్దసెలవుగైకొని యిం టికి వెడలిపోయెను.

సుందరసేనుఁడావిగ్రహము వ్రాతబల్లపైనుంచి బాగు గా దిలకింపఁజొచ్చెను. ఆకృష్ణప్రతిమ రమారమియొక యడు గెత్తుండెను. దానికి యెడమభాగమునరాధ మేలుమునుంగుతో నొయ్యారముగా నిలువంబడియుండెను. కృష్ణుఁడొకపాదముపై నొకపాదముంచుకొని త్రిభిగా నిలువంబడి పిల్లనగ్రోవియూదుచుం డు నట్లుండెను. ఆక్రోవి వెండిదియై చుట్టును బంగారు కట్లుగలిగి కొన్నికొన్నితావులందు కెంపులుస్థాపింపఁబడి యుండెను. కృష్ణు నకుమహారాజులుధరించుగాను పాదములవఱకు వ్రేలుచుండెను. ఆగౌనుబంగారుసన్నని తీగెలతోను నందుండులోపలిభాగము వెండితీగెలతోను దయారుకాబడియుండెను. కట్టినవస్త్రము స్వ ర్ణయుక్తమై కచ్చలతిచక్కఁగా నేర్పఱుపఁబడియుండెను. శిరము నబంగారుయుక్తమై పచ్చలచేతను, కెంపులచేతను, బొదగబడిన నెమలిపింఛము తళ తళ మెఱయుచుండెను. నుదుటవెండితేకు లుకలిగి మన్మథపద్మరాగవృత్తిఁగగల్గిన నిలువబొట్టు. (పట్టైవర్ధన

ము) కాళ్లిలుచుండెను. కంఠమున నవరత్నయుతమైన హారము వ్రేలాడుచుండెను. ముఖము కలకలనగుచు, కేరిగంటిచూపులు తనప్రక్కనున్న రాధపైకి పఱపుచుండెనోయనుగతిగా నుండెను. ఆవిగ్రహమును చూచినదాది యువరాజు భక్తిపరవశుఁడై యొకగదియందు రజితమందిరమొకటి తయారుచేయించి యందీ ప్రతిమనుంచి తానుప్రొద్దుటస్నానమాచరించి పూజించుచు పదిగంటలకు పిండినంటలతోను, సన్నబియ్యమన్నముతోను. దప్పకక్షీరాన్నముతో నైవేద్యమొనరించి పిమ్మట తానుభుజించుచుండెను. సాయంకాలము నిత్యముభజన, భజనానంతరము ఫలహారములొసంగెడి యేర్పాటుకావించెను. ఈతడావిగ్రహమును బూజించుటేమొదలింటసిరిసంపదలభివృద్ధి కాఁజొచ్చెను. సిరులుహెచ్చినకొలఁది యువరాజునకు భక్తికూడాహెచ్చుచుండెను. రాత్రిశయనింపబోవునపుడు ప్రాతఃకాలమున లేవఁబోవునపుడు గోపాలమూర్తిని ధ్యానించుటేకాక నడుచునపుడు నిర్మలముగాగూర్చుండినపుడు, ప్రతిక్షణమునకూడ శ్రీకృష్ణనామమేచింతనమై యుండెను. ఒకప్పుడాతఁడు తనయాత్మను వాసుదేవుని పాదారవిందములయందునిలిపి నిమీలతలోచనుఁడై తదేకదృష్టితో భగవతారాధనముసేయుచు తన్మయత్వమునొంది శరీరస్మృతికూడా తప్పియుండును. అన్నిగుణములయందుసీతఁడు భూలోకప్రహ్లాదుఁడను పేరంతట వ్యాపించెను.

శ్రీకృష్ణుఁడు వైకుంఠమున తనభర్మహర్మ్యమున నేడ వయంతస్తునందలి పైడాబామీదపూలపాన్పుపై శ్రీరుక్మిణితో

డ తలాడగ నేర్పఱచుకొని పండుకొనియుండెను. భద్రపాదము లొత్తుచుండ, సత్య గంధముపూయుచుండ, మిత్రవింద సురటివీ యుచుండ, జాంబవతి తాంబూలమందించుచుండ కాళిందివీణా రవ మొనర్చుచుండ, నాగ్నజిత్తు పాడుచుండ, భద్రి కప్పురని వ్వాళినిబట్టుచుండ, మధ్యమధ్యరాధ పరిహాసపు పల్కులచేన వ్వించుచుండ, మహానందపరవశుండై యుండుతఱిని రుక్మిణియి ట్లనియెను. మహాత్మా! మీభక్తుఁడగు సుందరసేనుఁడు పరిణ యములేకుండ మీపాదారవింద ధ్యానపరాయణుండై యున్న వాఁడు. ఏలకో మీరూరకుంటిరని ప్రశ్నింపగా గోపాలుఁడందు పై సుందరసేనునకుఁ దగినసుందరి యెవ్వతెయని యోచించు చుంటిననెను. అంతరాధ దేవా! మఱచితిరా! మనమొకనాడు గరుడవాహనారూఢులమై భూలోకముమీఁదుగాఁ బాతాళము నకు బోవుచుండ సింహళద్వీపము సమీపించితిమికదా? అక్క డ యుద్యానవనములో నాద్వీపాధిపతియగు మందారధాముని కూఁతురు మందారవతి మీవంటి స్వర్ణరాధాకృష్ణవిగ్రహము నర్చించుచుండుటకనలేదా? ఆభూపనందన యీరాజనందనునకు దగదా? ప్రతియంశమున వారిరువురుజ్జిగా యుందురని నాయ భిప్రాయము!

రుక్మి—(నవ్వుచు) ప్రియా! మీవలెవధువును సరుఁడె త్తుకొని పోవలెనా?

సత్య—అక్కా! అదికాదు. ఒక్కరత్నమిచ్చి కన్యా రత్నమును బొందవలెను.

జాంబ — సోదరీమణులారా! అంతతోఁదృప్తికాదు. ఒక్కమణికిద్దరుకన్యామణులు కావలెను.

కాళి — అదికాదు. ఏనదీతీరమునందో యేవనమునందోకనబడిన వనజాక్షిని నెమ్మదిగనాశ్రయించి యింటికిఁ గొని రావలెను.

మిత్రి — అగ్రజలారా! అట్లైనఁగొంతబాగానే యుండును. అదికాదు. వరునిడాబుదర్పముచూచి వధువేవరించవలెనట.

అగ్న — (పెదవివిఱచుకొని) అబ్బే! అదికాదు. ఏవోరెండు బక్కయెద్దులనోదుక్కియెద్దులనోహతమార్చి, మిక్కిలిశూరుఁడ ననిపించుకొని చక్కనిచుక్కయగుకన్యను గైకొనవలెనట.

భద్రి — సోదరీ! నీవుచెప్పినదొకతీరు. అదికాదు. ఏమియున్నన్న లేకున్నను పెండ్లికొడుకందగానితోకయని యాతనిపెండ్లికూఁతురు ప్రేమించవలెనట.

లక్ష — అంతతోసమాప్తమా? యంత్రతంత్రములునాలుగునేర్చి యేదోకపటతంత్రముచే యంత్రమునుగొట్టి కన్యను స్వాతంత్ర్యముగా గొనవలెనట.

రాధ — (పకపకనగుచు) మీరాకలువచించినది లోకరివాజు. అదికావదికాదు. ఏకన్యయెవ్వని పరిణయంబాడనెంచినదో యాకన్య చిన్ననాటనుండి యావరునియెత్తుకొనితిప్పుచు, ప్రేమచూపించి వరుఁడుపెద్దవాఁడైనపిదప పరిణయంబాకన్య యాడవలెనట. ఇదె యొక్కశ్రేష్ఠపద్ధతియన శ్రీకృష్ణుండు దరహాసి

తనవదనుఁడై యిట్లనియె మీమీకుండిన నలికిపాటునుబట్టి మీరట్లాడుకొనుచుండిరంతియెకాని వేఱొండుకాదు. అని వచించి గరుత్మంతునిబిలచి యిట్లాజ్ఞాపించెను. ఓయీ గరుడుఁడా! నీవు మాయాజ్ఞయని చెప్పి మాయాదేవిని వెంటఁగొని, యుజ్జయినీ యువరాజగు, సుందరసేనునిపై, నామాయనువిడిచి ఱెక్కల సందుననాతనిఁగొని తిన్నగా సింహళదేశపురాజైన మందారధామునినందనయైన మందారవతిపక్కలోఁ బరుండఁబెట్టి పిదపనిర్వురను మేల్కొనులాగున నొనరించివారల పరస్పరానురాగమెట్లుండునో కనిపెట్టితిరుగమాయచే వారలనిద్రపుచ్చియువరాజును యథాస్థానము జేర్చుమనెను. మహాదేవా! మీయానతినట్లే కావించెదనని పక్షిరాజుసెలవుగొని కార్యాచరణపరుఁడై వెడలెను. రుక్మిణీవాసుదేవునితో నేమిపాపమిది? పూర్తిగావారలను గల్పకూడదా యట్లాసపెట్టుటధర్మమా యనెను. రాధ కృష్ణునిపై నెట్టుకలువిరచి మొదటనుండి వీరిగుణములిట్టివేయన నిక్కమనిసాత్రాజితి హేళనజేసెను. జాంబవతీమిత్రవిందలు నిజముబాగుగా గనిపెట్టితిరని రాధాసత్యలను పొగడిరి. ఆరమణీరమణులకెంతవరకనురాగముకలదోయని పరీక్షించుటకుఁగాబోలు భగవానునియభిప్రాయమని కాళిందీభద్రలు వచించిరి. అయిననయియుండవచ్చునని లక్షణానగ్నజిత్తులు హెచ్చరించిరి. నారాయణుఁడా నారీమణులసరాగమునకు ముసిముసినగవులు నవ్వుచు వారితోనిట్లనియె. ఓకాంతామణులారా! ఆయువతీయువకుల నట్లుసల్పుమని యానతిచ్చుటకు రెండుకారణంబులు కలవు.

వినుండు. ఒకటి వారిరువురకొండొరులపై నెంతవఱకుఁ జెలికా
రమున్నదో కనిపెట్టుట. రెండవది యిట్టిమమకారులను ముందు
గాగలవనీయక జాగుచేసినకొలది యొకరిపై నొకరికిప్రేమ హె
చ్చయి చీకులేక చేవలుతేటియుండును. అదిగాక వెంటనేవారల
నుగల్పిన కథలేనేలేదు. ఉన్నను చిత్రమేలేదు. నిక్కమని యీ
చక్కనాంగులందరు శ్రీకృష్ణుని చెక్కులపైఁ బొడచిరి.

గరుడుఁడు రమాధవునియానతిప్రకారము మాయాదే
ని వెంటఁగొని యుజ్జయినీయువరాజాంతఃపురము ప్రవేశించి
యాతనితనపక్షములసందున నిముడ్చుకొని రివ్వనసగిరిపోయి
సింహళద్వీపభూపాలున పట్టియగు మందారవతిపజ్జను పరుండఁ
బెట్టి తానొకదోమయై యీ యువరాజును బొడచెను. ఆతఁ
డులికిపడిలేచునరికి తనయంతిపురికాకుండయుఁ దనపక్క నొక్క
చక్కనిచక్కెఱబొమ్మ పండుకొనియుండుటయుగాంచి యిదని
క్కమాలేక కలయాయని సంశయచిత్తుఁడై యెట్టకేలకిట్లు నిశ్చ
యించుకొనెను. ఓహో! నేనుబూర్తిగానైన మెలుకువతోనే
యుంటిని. ఇదికలగాదు. కాని యిచ్చటికి నేనేగతిగానేగితిని?
ఇయ్యది యేదేశము? ఈయిందువదన యేరాజనందన? బలారె!
యిదియంతయు వింతగానున్నయది. అని పందిలిమంచమునను
డిడిగ్గి విద్యుతుదీపములకాంతిని నాదంతిగమన కమనీయతగాంచి
యిది యొకవిద్యుల్లతయో? లేక పసిడిసలాకయో? కాకగంధర్వ
గంధసింధురయానయో? కాదేనిపన్నగవన్నెలాడియో? కాకుం
డిన నమరనారీమణియో? లేకుండినవిద్యాధరాంగనయో? లేదే

ని గరుడకాంతయో నై యుండవలెను. కాని నరనారీమణిమాత్రము కాదు. వారికీసౌందర్యమెక్కడిది? వారలకీ శరీరసౌకుమార్యమెటనుండివచ్చినది? ఈమె నన్నిటకెట్లుకొనివచ్చినది? కొనివచ్చి తా నేమియు నెఱుంగనిదానివలె నిటులనిద్రించుచున్నయది? ఆహా! ఆడువారిమాయలు హరునికైనను దెలియవు కదా? లేపి సంగతిసందర్భంబు లరయుదునా యేమి? లేపినచో నేమిముప్పువాటిల్లునో? పోనిమ్ము లేపక నూరకొందమన్న తెల్లవారగ నేనన్ను పట్టుకొని చోరునిగా బంధించిన నేమిసేయఁగలను? నాకు దిక్కెవ్వరు? ఆహా! యేమీ దైవసంఘటన? కానిమ్ము కానున్నది కాకమానదు. ఇందు నేనిప్పటివరకేతప్పు నొనరించి యెఱుంగను. ఇందులకు మాయశోదానందనుఁడె సాక్షి. అతనిదె యీభారము. అనుచు నామగువ చెక్కిలి నొక్కెను. తటాలున నావన్నెలాడి కన్నులు తెఱచి చూచుసరికి కట్టెదుట నవమోహనాకారుఁడగు పురుషసింహుని గాంచి యేమీ? యీసుందరుడెవఁడు? యిందిరానందనుఁడా? యింద్రనందనుఁడా? ఆహా! యేమీ? సుందరము? నామందిరమున నీతఁడెట్లుసొచ్చెను? ఇది స్వప్నమా? లేకనిజమా? ఇదిస్వప్నమెట్లగును? స్పష్టముగా మెలఁకువగానుంటినికదా? ఇదియంతయు శ్రీకృష్ణభగవానుని యనుగ్రహమై యుండవలెను. (ఆహో జ్ఞప్తికివచ్చినది ) ఇప్పటికి సరిగానర్ధవత్సరము పూర్తియైనది. ఆమహానీయుఁడే ఈమహానీయుని బంపియుండవలె నరసెదగాకయని తటాలున మంచము నుండి డిగ్గెను. అప్పుడు వారల కీక్రిందిసంభాషణము జరిగెను

సుంద—సుందరీ! యిందిరాదేవికి రూపమందున సీడగు నీవేనృపనందనుని గర్భరత్నమవై ఫలించితివి?

మందా—మందారధాముఁడను సింహళద్వీపనాథునకు.

సుంద—నీనామపవిత్రాక్షరములు?

మందా—మందారవతి. ఆర్యపుత్రా! మీరెవ్వనివంశోద్ధారణము గావింప జనించినపారిజాతమవు?

సుంద—అనంగసేనుఁడను నుజ్జయినీపురాధీశుని.

మందా—భవన్నామక్షరములు.

సుంద—సుందరసేనుఁడందురు.

మందా—ఓహో! మహాత్మా! భూలోకమున నర్థిజన పారిజాతంబని ప్రసిద్ధిగాంచిన విక్రమార్కుని సంతతివారలా?

సుంద—అగును. అతనినాలవతరము వాఁడను.

మందా—రాధాకృష్ణస్వర్ణప్రతిమ మీాకగుపించినదా?

సుంద—(ఆశ్చర్యముతో) ఓహో! ఆప్రతిమసంగతి నీకెట్లు తెలియును?

మందా—నేనడిగినదానికి జవాబొసంగుడు.

సుంద—ఆహా! దొరికినది. నాటవోలె నాకైశ్వర్యము భక్తి హెచ్చినది. కాని దానిని నీవెటులెఱుంగుదువో యది తెల్పగోరెదను.

మందా—ఎఱుంగుటకేమి? మీారు నిశ్చయముగా గజదొంగలు.

సుంద—(నివ్వెరపోయి) అదేమిటి?

మందా—ఏమున్నది; అదిమొదట నాయది. మీరు రమారమీ యారుమాసముల క్రితమది మీచేతికంకియుండ వచ్చును.

సుంద—నేను మ్రుచ్చునా?

మందా—ఇంకనుసందియ మేమి?

సుంద—ఎట్టులు?

మందా—ఎట్టులా? స్పష్టముగాఁగనబడుటలేదా? నావి గ్రిహమును హరించుటయొకఁటి అద్దమరేయిని నాయంతిపురిని జొచ్చుట ఈరెండును జాలవా?

సుంద—చెలీ! చోరుఁడ నేనా?

మందా—అంతియె కాదు జాఱుఁడవుకూడ నగుదువు.

సుంద—ఇంకా యుాతవఱకు రాలేదే?

మందా—అదిమాత్రమెంత? ఊరకున్న నదియు దా పైనదే.

సుంద—నన్నేమిచేయ నెంచితివి?

మందా—చోరునకేమిశిక్ష. బంధనమే

సుంద—నీబాహులతలనే తీఁగలతో బంధింతువా యేమి?

మందా—మీయట్టి చోరాగ్రేశరుల కదియేనా శిక్ష?

సుంద—మేము రాజాగ్రేశరుల మందుకామందలింపు చాలును.

మందా—తెల్లవాఱునసుక నాగెదరా?

సుంద — ఏమో నీదయ. కానీ బంధుకోటిలోఁ జేరిన నన్ను నన్యథా తలంచుట ధర్మమా? పంటయింట కుందేలుగతిగా నీ యింటఁ జొచ్చితి. వాల్గంటీ! నన్నంటకవిడుచుట ధర్మము కాదు వినుము,

కం. సుందరి! నీవసితికి నే
విందుఁడనై వచ్చితి, నర । విందదళాక్షీ!
విందొసఁగి నిలుపుకొమ్మిక
మందారవతియను పేరు । మాన్యులు మెచ్చనర్.

మందారశబ్దమున కర్థ మెఱుఁగుదువా? మందారమనగా గల్పవృక్షము. కల్పవృక్షము కోరినకోర్కె లొసంగును. కావున దైవనిర్ణీతమువల్ల నీమందిరముఁ జొచ్చిన యీసుందరసేనుని యతిథిగా గారవించి విందొసఁగి మందారవతియను నామధేయ మును సార్థకపఱచుకొమ్ము.

మందా — (నవ్వుచు) ఓహో! సుందరసేనా! చోరులను మీరాజ్యమందీ గతిగానే శిక్షింతురా!

సుంద — ఓహో! నాయట్టిచోరుల కదియే శిక్ష.

మందా — పాపమనుభవించుట కష్టమే.

సుంద — కష్టమో సుఖమో యనుభవించునప్పుడే కదా తెలియుట.

మందా — దేవా! మీకు నామధేయ మేవారలొసంగిరో సార్థకముగానున్నది.

ఉ. సుందరమైనరూప, మతి । సుందరమైనసుభాషణంబు లా
సుందరమైనదృక్చయము । సుందరమా చయదంబులుంటచే
సుందరసేననామ మది । సుందరమై సరిపోయె
సుంద—	కానియో
సుందరి! నీదుచెల్మెసఁగ । సుందరశబ్దము సార్థకంబగున్

మందా—దేవా! నాచెలిమివలన మీయొక్కనామమే సార్థకమగును కాని మీచెలిమివలన నాయొక్కజన్మమే తరించును.

సుంద—అయినచో నేధన్యుడనే.

మందా—మీరననేల? నేనుమాత్రము కానా?

సుంద—మీజనకుండన్యథా చరించిన?

మందా—ఆతఁడట్టివాఁడుకాడు. నామదిననుసరించియే నడచును.

సుంద—చెలీ! ఆహా! పొఱఁబాటున చెలీయనుచుంటి నేమి? రాకుమరీ!

మందా—ఏమీ? ఆకంగారు. నేనంగీకరించినప్పుడు. చెలీ! ప్రియా! సఖీ! యని బిలుచుటకేమి యభ్యంతరము? మీకేల్లాలను గానఁటినా?

సుంద—ఆహా! యిప్పుడుగదా పూర్ణధన్యుఁడను. అయ్యయో యేమి పొరబడుచుంటిని. ధన్యత్వమేది?

మందా—ఏమీ యటులనుచుంటిరి? ఈమందారవతికి మరియొకపెండ్లి యున్నదా?

సుంద—కాదు. నాకోరిక నెరవేర్చిన నట్లు తలంపను.

మందా—ఎద్దియో సెలవొసంగుఁడు.

సుంద—మనస్ఫూర్తిగా.

మందా—మనస్ఫూర్తిగా ననవేల? మనస్స్వర్ణవిగ్రహ గోపాలుని సాక్షిగా.

సుంద—అయినచో నాకు నీయలంకారములొసంగి నాయలంకారములను నీవు ధరింపుము.

మందా—అంతేకఁదా. అని యాసుందరి తనకుండఁబడిన కంటె, కట్టుకాసులపేరు. గజ్జలొడ్డాణంబు, ముఱుఁగులు, బంగారందెలు కడియములు మున్నగు జవారినంతయు సుందరసేనున కలంకరించి, యాతని బంగారుగోవత్రాడు, మురుగులు చేతులపదివ్రేళ్ళ యుంగరములు తానలంకరించుకొని మరియు నారాజకుమారునిపైఁగల సేలంజరీకండువాను తాఁగప్పుకొనగా సుందరసేనుఁడెంతయు సంతసించి యాకాంతచుబుకమునంటి నేనిప్పుడుకఁదా పూరాధన్యుఁడను. చెలీ! ప్రేయసీ! ప్రియా! సఖీ! మన్మనోహారిణీ! యని పిలుచుటకని వచించుచు నామెయొడిలో శిరముంచుకొని నిద్రించెను. మందారవతి ప్రియా! యెంతలో నిద్రాదేవి మిమ్ము వరించినదియని పలుకుచునామె నిద్రించెను. అంత గరుడుఁ డిదేసమయమనియెంచి తనఱెక్కలసందు నమరిల నానృపనందనుని నిఱికించుకొని రివ్వునమింటికెగసి యుజ్జయినీయంతఃపురములో నెప్పటట్టుల పందిరిమంచముపైఁ పరుండఁబెట్టి తన నిజనివాసమగువైకుంఠమునకు వెడలిపోయెను

వందిమాగధులుస్తుతింప సుందరసేనుఁడు మేల్కాంచెను తన కట్టెదుటనున్న నిలువుటద్దములోఁ దనరూపమును జూచుకొనుసరికిఁ దనశరీరమున నారీమణులయలంకారము లలరారుచుండెను. వాటిపైనమందారవతియను నామాక్షరములు చెక్కబడియుండెను. రాత్రితానుకన్నది కలయని యూహించుటకెంతమాత్రమును వానిస్వాంతమునకుఁ దోపలేదు. కారణమేమన ప్రత్యక్షముగా దనయొడలియందలి యాభాసురాంగి భూషణంబులు భాసిలుచుండుటయే. అందుపై నానృపనందనుఁడు నిసియందు తాఁగాంచిననాయొయ్యారి నడలయొయ్యారము నావాల్గంటి క్రీగంటిచూపులవిలాసము, నావగలాడినగుమోము సాగను, ఆసోగనేత్రి లేఁగానుకివి, ఆసరసిజాక్షి సరసములచతురత, యామెమ్మెలాడినర్మభాషల మర్మచతురత, డెందమున దలంచుకొని తలంచుకొని వలరాచవాని వాడితూపులకులోనై పిశాచముసోఁకిన మనుజునిపగిది యొకసారినగుచు, నొకసారి విచారించుచు. నొకసారి యెంతపనిజరిగినదని నాసపై వ్రేలిడుకొనుచు, నొకసారి మందారవతీ! నీయందముచూపవాయని పలుకుచు, నొకసారి పెద్దనిట్టూర్పువిడచి పర్యంకముపైఁబండుకొని వెంటనేలేచుచు, ననేకవిధముల నాపసోపాలుపడఁ జొచ్చెను.

ఈసంగతినంతయు యువరాజుగదిచెంగట పహారానిచ్చుచుండిన భటులుకాంచినవారలై వెంటనే ఱేనికెఱింగించిరి. అంత నాభూకాంతుండు తన తనయునిచెంతకేతెంచి యాతని మేనిపైఁబ్రకాశించెడు భూషణములుగని యావద్వృత్తాంతము

తెలియఁగోరి పుత్రునడిగెను. ఆతఁడుదాచకుండ రాత్రిజఱిగిన సమాచారమంతయు బూసఁగుచ్చినట్లు తండ్రికి విన్నవించి యిట్లనియె.

జనకా! నీదయవలన నాకేమియునులోటులేదు. వలసి నంతధనమా యున్నది. పాలింపవలెనన్న రాజ్యమాకలదు. ఇంత వైభవమున్నందులకట్టి భాసురాంగిని యర్ధాంగిగా గ్రహింప కున్న, నివియన్నియును నాకునిష్ఫలంబులే. అది కాంత కాదు. మనగృహమునకు విద్యుత్కాంతి, తరుణికాదు సంసారమను మహాసాగరమునుండి నన్నుదాటించుటకై మనగోపాలకృష్ణుని వల్లజన్మింపఁజేసిన గొప్పతరణి, గోలకాదు మారుఁడు చికిలి చేసి గోవాండ్రపైకి విడిచినకోల, వేయేల నాకదిదారమైన ప్రాణరక్షణ కాధారముకల్పించినదియె, సిగ్గెందులకారెయొప్పులాడి, యాకప్పురగంధి తప్పకయొకపక్షములో నాసమక్షమునుండక బోయిన నీకన్నసుతుండు గతాసుండగునని నిశ్చయించుకొమ్ము నమ్ముమార్యవరా నమ్ముము. అని వెఱ్ఱివానివలె విలోకించు టయుఁ వెఱ్ఱికృత్యములొనరించుటయు ప్రారంభించెను. ఆరోజు మొదలు క్రమముగానన్నపానాదులు తగ్గి కృశింపమొదలిడెను.

కుమారునియవస్థకు వనంగసేనుఁడు పలువిధముల చింతింపఁ దొడంగెను. ఎక్కడిసింహళము? యెక్కడయుజ్జయిని? ఎక్కడిమందారవతి? పదునైదుదివసంబులలో వివాహమెట్లు జరుఁగును? ఇచ్చటనుండి యచటకేగుటకే సుమారు రెండు మాసములు పట్టునుగదా? ఈటోగా నాతనయుఁడు మోహాం

ధుఁడై ప్రాణములు పాయునేమో? ఒకవేళపాయకుండిన నెంత శ్రమకైననోర్చి లంకాపట్టణముచేరి నాపట్టికి తనపట్టినిమ్మని యూరాపట్టినికోరిన యాతఁడేమి పెట్టుసరిచేయునోకదా! ఆహా! దైవమా! నీకృత్యము లద్భుతములు! నీవిలాసము లాశ్చర్యములు. లేకున్న మందారవతిభూషణములు నానందనుని శరీరమందలరారనేల? ఇదియేమిటి? నీచైదమే! కానిమ్ము? అకారణముగా నాకుమారునకు విచారముకల్పించిన నీవు పక్షముదినములలో నాసుందరిని నానందనునకుఁగూర్చి ముదమందులాగున నెందులకునొనరించవో చూచెదగాక! ఆతఁడు నీభక్తుఁడేకదా? భక్తవత్సలుఁడని లోకవిఖ్యాతముగా సంపాదించిన నీబిరుదమునకునేడు కలంకముదెచ్చుకొందువేమో చూచెదగాక యనితానుచేయునదిలేక భారమంతయు నాస్వర్ణగోపాలకృష్ణునిపైఁ బడవైచి మిన్నకుండెను.

మందారవతి ప్రాతఃకాలమున లేచి తనశరీరమందుఁగల పూరుషభూషణంబుల కచ్చెరువొందుచు రాత్రి తానుసుందరసేనునితోఁ గలసిమెలసి సంభాషించినగతియంతయు నిశ్చయమని మనంబుననిశ్చయించుకొనెను. ఆసుందరసేనుని యుత్తరీయముకప్పుకొని పర్యంకముపైఁగూర్చుండి రాత్రిచర్యలను దలంచుచు నువ్విళులూరుచు నిట్లుతలంచెను. ఆహా! భుజించుటకు సంసిద్ధముగా నోటియొద్దపెట్టుకొన్న యాహారమును గ్రద్ద తన్నుకొనిపోయినవిధంబుగా నామందిరమునుజొచ్చి యాసుందరసేనుఁ డానందముగాఁబ్రసంగించుతఱి నన్నాపాడునిద్దుఱ పిశా

చదేవత యావహించి పర్యంకముపైఁ బడవైచిపోయినది. అయారె! ఇంకానాయొయ్యారికాడెట్లు నాపజ్జకరుదెంచును? ఇది కలయందునాయాపురుషసింహుని భూషణములెట్లు నాయొడలిని ప్రకాశించును? అని వెఱ్ఱిదానివలె నగుచు, విచారించుచు, చటాలున లేచుచు, మారపిశాచమునకులోనై డెందమాసుందరసేనునిపై నిలిపి, నిర్జీవప్రతిమవలె యామంచమునన్లె కూర్చొనియుండెను. మందారవతివేషము ముందుగతిగానుండక యలంకారములు మారుటయు, నెంతపిల్చినను పలుకకుండుటయు, వెఱ్ఱిచూపులుచూచుటయు చెలిమికత్తియ లావృత్తాంతము తండ్రియగు మందారధాముని కెఱిఁగించిరి. ఆతఁడాశ్చర్యచకితుఁడై కూఁతుచెంతకేతెంచి యామెను నొడియందుఁగూర్చుండఁబెట్టుకొని బుజ్జగించి అమ్మా! యీతొందరలేమిటి? యీబనారసుకందువా యెచ్చటనుండివచ్చెను? మున్నునీకుఁగల యాభరణంబులేమయ్యె? నిదియంతయు వింతగానున్నయది నాచెంతనీ సంగతియంతయు దాఁచక దెలుపుమని యడిగెను.

మందారవతి—తండ్రీ! యీయుదంతమంతయు నింద్రజాలమువలె నున్నది. నేనెప్పటివలె పందిలిమంచముపైఁ బండుకొనియుంటిని. వేసినతలుపులు వేసినట్టులే యున్నవి. విద్యుద్దీపములు ప్రకాశించుచునేయున్నవి. ఒక యెలజవ్వనపూరుషుఁడు సుకుమారుఁడు, సుందరాంగుఁడు, ఉజ్జయినీకి యువరాజు, అవివాహితుఁడునగు సుందరసేనుఁడను నామముగల రాకుమారుఁడు నామంచముపైఁగూర్చొని నన్నులేపెను. నేనుకన్నులువిప్పి

చూచుసరికి నాయెదుట రతీదేవిభర్తయగు ననంగునివలె నావ
జ్జను గూరుచుండెను. మేమిద్దఱమొండొరుల నెఱింగించుకుం
టిమి. మాయిద్దరియొక్క రూపలావణ్యములయందేమి? విద్యా
బుద్ధులయందేమి? స్థితిగతులయందేమి? యొకరికొకరు తీసిపో
కుండా యుండుటంబట్టి మాజోడుసరిగా కుదిరినదని సంతోషిం
చుకొంటిమి. అంతియెకాదు తండ్రీ! గాంధర్వవిధిగా బరిణయ
మైనదనికూడా యెంచుము. ఇంతయేల? నాకాతఁడు భర్తగా
కున్న నాజన్మనేటితోసరి. ఆతనికి నేభార్యగాకున్న నాతఁడు
కూడ నంతియే. మాకిరువురకిట్టి భాషలుకలవు. మాకొకరిపై
నొకరికి ప్రేమగలదు. కనుక నేభూషణములను మార్చుకొంటిమి.
ఒకపక్షముదినములలో నాతనిసందర్శనమునాకు లభింపకున్న
నీకీమందారవతియను నందనలేదనుకొమ్ము. అని యింకనెవ్వియో
మారవికారవతియగు సమ్మదగజయాన లజ్జవిడిచి జనకునితో
ఖండితముగాఁ జెప్పెను.

మందారధాముఁడు తన తనయకుఁగలిగిన సంతాపము
నకు డెందమునగుందుచు నిట్లుతలపోసెను. ఆహా! యెక్కడియు
జ్జయిని? ఎక్కడిసింహాళము? వీరిద్దఱకుసమాగమం బెట్లు? ఇదం
తయు నొకపక్షములో జఱుఁగుటెట్లు? అట్లుగాకున్న నాబహిః
ప్రాణమైనకూఁతుప్రాణములు నిలుచుటెట్లు? దానితోడనే లోక
మనిచింతించునాతను నదిలేకున్ననిలుచుటెట్లు? ఇదంతయువిచా
రణీయముగా నున్నయది. అమ్మా! ఇంతత్వరలో నీకార్యమెట్లు
ముగియునో తెలియకున్నది. అయినను నాకు బాల్యస్నేహితుఁ

డు మనహితముకోరువాఁడును త్రికాలవేదియునగు ఆనందశర్మ
యను ఋషిపుంగవుఁడు కలఁడుకదా యాతనిచెంత కేగి యీ
యుదంతమునంతయు నెఱింగించెదనని కూఁతునునోడినుండిదించి
బిరాన లేచి రాజపుంగవుఁడు మునిపుంగవుని చెంత కేతెంచెను.

ఆనందశర్మ తనశిష్యులవలన నృపాలుని యాగమనము
విని యెదురేగి యుచితాసనమునంబున గూర్చుండనియమించి
యిట్లనియె. రాజోత్తమా! నీరాకయెందులకో యోగదృష్టిని
విచారించితిని. నీకాయుజ్జయినీయువరాజల్లుఁడగుట సర్వవిధం
బుల శ్రేయస్కరమే? ఏమంటివా? మున్ను నీకూఁతురు పూజిం
చు స్వర్ణగోపాలుఁడా యువరాజుచెంగట యర్చనలొందుచు నా
తనిభక్తికి మెచ్చి భక్తురాలగు నీసుత కారాజసుతుఁడు తగుపతి
యనియెంచి వీరల ప్రేమాస్పదము లొండొరులపై నెటులుం
డునో యనుతలంపున పక్షిరాజుచే నాక్షితిపతికుమారుని నీత
నయపక్కలోఁ బరుండఁబెట్టి మేలుకొలుపించెను. అప్పుడువా
రలొండొరులను విలోకించుకొని మోహపరవశులైరి. యొకరి
నొకరు ప్రేమించుకొనిరి. భూషణంబులు మార్చుకొనిరి. అంత
వారలకు నిద్రాదేవతను నావహింపఁజేసి తిరుగ నానరపతికు
మారుని గరుడుఁడు ఱెక్కలనిరుకించుకొని యుజ్జయినియం
దెప్పటి యంతఃపురమున జేర్చెను. అతఁడు మహాభక్తుఁడు.
సుగుణసంపన్నుఁడు. వినయశీలుఁడు. నయశాలి, మిగులసుం
దరాంగుఁడు. ధనికుఁడు. ఉజ్జయినీయువరాజు. ఏవిషయంబున
నెంచినను నీకూఁతుకంటె ఒకవన్నెవాసియే యనితలంపవచ్చును.

అందుచే వారలిద్దఱకు సంబంధము ప్రీతివారికొనందమే యని ఋషీంద్రుఁడు వచించెను. మహాత్మా! వారిబాంధవ్యము నాకును ప్రమోదమేకానీ యిక్కడకు సుమారురెండుమాసములు ప్రయాణముగల యుజ్జయినీయందుగల నాన్నపనందనుఁడు పదునైదుదినంబులలో నిటకేగతెఁగాగలఁడు? అటులరాకున్న నాచిన్నికన్నియ జీవించుటయెట్లు? అదిలేకున్న నాకీరాజ్యమెందుకు? యీభాగ్యమెందులకు? యీభోగ్యమెందులకు? నేను మాత్రము జీవింతునాయని దుఃఖించుభూకాంతునితో మౌని యిట్లువచించె. భూపా! నిన్నాపదనుండి తొలగింపగల నీచెలికాడుండ యేలనడలెదవు? పదునైదుదినములు గడువున్నదికదా? అంతవఱకేల? నేటికైదుదినము లున్నది పంచమిసోమవారము ఆరోజుప్రాతఃకాలము పదిగంటలగునప్పటికి నీయల్లునినీమందిరమునను౦చువాఁడను నాశక్తిచూడుమని నిలువఁబడి రాజుచూచుచుండఁగనే మాయమైపోయెను. క్షితీంద్రుఁడు మౌనీంద్రుని ప్రజ్ఞకువింతపడి యీవృత్తాంతమును దనకూఁతనకుఁ దెలుపనంతఃపురమునకు వెడలిపోయెను.

అట్లు యోగమాయచే నదృశ్యుఁడైన ఋషిపుంగవుఁడు యుజ్జయినీకాసారమున దేలెను. ఈ కాసారమునందే స్వర్ణగోపాలవిగ్రహము చక్రికుప్రునకు దొరకినది. అదియేనున యుజ్జయినీయువరాజుపూజించుచున్నది. చదువరులారా! జ్ఞాపకముతెచ్చుకొనుండు. ఈకొలను గట్టునజేరియే యొకవిష్ణాలయము కల

డు. అందియోగీంద్రుఁడు ప్రవేశించి యామహావిష్ణువు నిట్లు స్తుతించెను.

## — దశావతార దండకము —

శ్రీ శ్రీ మహాదేవదేవా! కృపాపూర్ణభావా! ప్రభావా! సుభావా! యనంతా! యతీతా! గుమేయా! పరంధామ! యోనిర్వికారా! నిరూఢా! యహోనిర్విచారా! నిరాకార! ధీరా! సువీరా! వరా! దీనమందార! త్రైలోక్యసంచార! దుర్మార్గసంహార! యోసుందరాకార! బ్రహ్మాండభాండంబు నిర్మింగాప బ్రహ్మవై, దానిపోషింపఁగా విష్ణువై, దానినిర్మూలమున్ జేయగా నీశువై క్రాలెదీవేకదా? అష్టదిక్పాలకుల్ సూర్యచంద్రుల్ నవబ్రహ్మలు న్నీవె, యేకాదశీరుద్రులున్నీవె, యాకాశమున్నీవె, నక్షత్రముల్నీవె, రేయింబవల్నీవెగా, నీవులేనట్టి చేష్టులేదేకదా? యచ్యుతా! యద్వితీయా! పరబ్రహ్మ! నిత్యా! త్రిమూర్త్యాత్మరూపా! సురూపా! మహాత్మా! మహేశా! మహాభాగ! దైత్యుండు వేదంబులన్ జౌర్యముల్ సల్పి వారాశిలో డాఁగగా మీనువై యందులోఁజొచ్చి యాదుష్టునిన్ గూల్చి యవ్వాటినిం దెచ్చి యానల్వకున్ గూర్చి కైవారముల్ పొంది తీవేకదా? రాక్షసుల్ దేవతుల్ మందారగ్రావముఁ క్షీరాబ్ధిలోనుంచి కవ్వంబుగాఁ జిల్కఁగా నద్దిమున్గంగ కూర్మంబవయి దానిబైకెత్తి పీయూషముఁ గూర్చితీవేకదా? క్ష్మాతలంబంతయున్ జాపగాఁజుట్టి నాదానవున్ దంష్ట్రివై కూల్చితీవేకదా? యుక్కుకంబంబునందుఁ నృసింహుం

డవై యుద్భవంబొంది జృంభించి హేమాక్షునిఁ గుక్షిఁ ఛేదించి ఛేదించి రక్తంబునున్ ద్రావి ప్రహ్లాదునున్ గాచి రక్షించితివే కదా? పొట్టివై దిట్టవై గట్టిగా నా బలిన్ వేడి పాదత్రయీభూమి నర్థించి యొక్కంజచే నాకసంబుఁ మఱొక్కంజచే ధాత్రినిన్ గప్పి వేరంజ నిల్పంగఁ జోటెదియంచా సురద్వైరిమూర్ధంబు నందుంచి పాతాళలోకంబునం జొచ్చెడాతీరుగా ద్రొక్కితివే కదా? జామగ్న్యుండవై క్షత్రియుల్ శీర్షముల్ త్రెంచి స్వర్గంబుకుఁ మెట్లుగాఁ గట్టితివే కదా? రామ సౌమిత్రి కైకేయి శత్రుఘ్నులఁ నాల్గురూపంబులం జెంది పిత్రాజ్ఞచేఁ గానకేతెంచి యర్ధాంగినిఁ వేగఁ గోల్పోయి సుగ్రీవునిఁ బట్టి యవ్వాలిఁ గూలగాఁ గొట్టి భూపుత్రివృత్తాంతముఁ వాయుపుత్రుండు చెప్పంగ రత్నాకరంబప్డు బంధించి లంకాధిపున్ బుత్రమిత్రాది సద్బాంధుసందోహముల్ జీల్చి చెండాడితివే కదా? రామకృష్ణుండవై ద్రోహులం ద్రెంచి కౌంతేయపక్షంబునన్ జేరి సంగ్రామరంగంబు హత్తించి యాదార్తరాష్ట్రాళినిన్ బార్థవశ్రేణినిన్ వింతగా నాకురుక్షేత్రమందుఁ వధింపించి భూభారముఁ బాపితివే కదా? పాపులఁ ద్రోవగా నాజగన్నాథమందీకలిన్ బౌద్ధదేవుండవై పుట్టితివే కదా? యింకనల్క్యావతారంబునున్ దాల్చెడాల్కత్తిచేఁ బట్టి యుచ్చైశ్రవంబెక్కి మర్త్యావళీయుత్తమాంగంబులఁ జెండవే పూలచెండ్లట్లు లాతీరుకల్పాంతమున్ జేసి క్షీరాబ్ధిలోఁ జిన్నిమాత్రాకుపైఁ బండి విశ్రాంతి చేకొందువీవే కదా? దేవతాచక్రవర్తీ! లసద్ఖ్యాతీ! నీకీర్తి వర్ణింప నేనెంతవాడన్ దయాసింధు

శ్రీసుందరారామ యాఖ్యన్గృహంబ్రోవుమా శ్రీరమాధీశ!
యీశా! నమస్తే నమస్తే న్నమః

అని యీగతిగామహావిష్ణువును స్తుతియించి ఘంటానినాదము సల్పెను. చదువరులారా! ఇక్కడ నొకసంగతిజ్ఞప్తికిఁ దెచ్చుకొండు. సుందరసేనరాకుమారునకు స్వర్ణగోపాలమూర్తిఁ నొసంగిన చక్రగుప్తకుమారునకు నాటవోలె మతిపోయి దిగంబరుఁడై కనుపించినవారిపై రాళ్ళనుఱువ్వుచు వెక్కిరించుచు దిట్టుచు స్వేచ్ఛగాదిరుగుచుండెను. అన్నపానీయములయందు హితవుతప్పెను. అతఁడాసమయమున నామహావిష్ణువుయొక్క యాలయ సమీపముననుండిపోవుచు ఘంటారవమాలించి లోన బ్రవేశించి యీగుడియందు జొచ్చినదెవరు? యీఘంటనెందులకువాయించిరి? బుద్ధిలేదాయని మహానివర్యునిపై మండిపడెను. మునీంద్రుఁడు తనయోగదండమునొకసారి యాకోమటిబిడ్డయౌదలయందుంచి యెవ్వియోమంత్రములు చదివెను. ఆమంత్రరాజమీతనికర్ణద్వయంబునజొచ్చినంతనే పరుసముసోకినయినుము బంగారమైనటుల మతిభ్రష్టత్వమనే తమమునుండి విముక్తుఁడై జ్ఞానజ్యోతివలె ప్రకాశించుచు తానునంబరహీనుఁడనని తెలిసికొన్నవాఁడై మర్మేంద్రియమును వామకరమునమూసుకొని యొక్కపఱుగున నింటివద్దవ్రాలెను. ఆతనిజనకుఁడగు శంఖగుప్తమనంబున నద్భుతమునంది యిట్లుతలంచెను. ఏమిది! ఇదివరలో నీతనిచే గోచిపెట్టించలేకపోతిని యిప్పుడింత లజ్జావంతుఁడగుటకు గతంబేమియని కుమారునిబుజ్జగించి యడిగెను. ఆతఁడా

ఋషివరుని ప్రభావము తెలిపెను. తనకుమారుఁ బట్టియున్న మతి భ్రమ రాకుమారునకుఁ గుదర్పఁజాలుఁడా యనియెంచి వెంటనే యనంగసేనునికడకేతెంచి వృత్తాంతమంతయు విన్నవించెను. రాజు సుందరసేనునిఁ దోడ్కొని విస్తారమగు నుద్యానమున తాపసికడ కరుదెంచి నమస్కరించి తనకుమారుని పరిస్థితినియు నవస్థనంతయు విశదపఱిచెను. సుందరసేనునికై యతఁడు దెచ్చిన ఋషీంద్రుఁడానందపరవశుఁడై యాతేపితో నిట్లనియె. రాజా! నాయందునీకు నమ్మకకలదేని నీనందనుని నాయధీనమందుంచి యింటికి వెడలుము వారముదినంబులలో నీతనయుని యాతఁడు వరించిన తన్వితోఁగానివచ్చి యీయాలయంబున నుంచెదనని వచించెను. రాజువల్లెయని యాదేవళమువిడిచి తనమందిరమునకు వెడలిపోయెను. ఋషిపుంగవుఁడు సుందరసేనుని గక్షయందిముడ్చుకొని యోగమహిమవలన రివ్వునపైకెగసి సింహళదేశాధీశుని తనయ యగు మందారవతి యంతఃపురప్రాంగణమున నడించి మందారధామునకేతేఁగింప వెడలిపోయెను.

సుందరసేనుఁ డద్భుతపడి నాదుకలలోఁగన్న మందిరమిదియేకదా? మైన నామందారవతియెక్కడ? యని యోచించుచుండ నాచంచలాక్షి మించుతీఁగవలె కట్టెదుటనిలువంబడి యిట్లనియె.

మందా—ఓహో! అద్దమురేయి నీయొకముద్ది యలంకారములనుహరించి పారిపోయినచోరులా? నీ రేనా రాకుమారులు!

సుంద — చెలీ! అర్ధమరేయివేళ నీయొద్దకునన్ను రప్పించుకొని నాయలంకారములు, పైమీదియుత్తరీయమును గైకొని, పైగానాచిత్తమునుహరించి యేమియెఱుంగని సంగనాచిగతిగా నన్నెప్పటిచోటనుంచిన మించుబోఁడివినీవా నీవా చోరురాలవు? నేనా? బలారె! ఇదియేకాఁబోలు స్త్రీలబొంకుగోడ పూరుషులబొంకు దడితో సమానమనునది.

మందా — ఆర్యపుత్రా! నేనామిమ్ములనునాయంతిపురికి రప్పించినది.

సుంద — సుందరీ! కాకున్న నెవ్వరు? అంతయేల? యిది సాక్ష్యముకాదా?

మందా — దేవా! చోరునకుశిక్షయుండదా? మీరాజ్యమున లేదానేమి? అందులకై యేకదా మిమ్ములనుగొని వచ్చినది.

సుంద — సఖీ! ఒకేనేరముచేసినవారిలో నొకరినియనగా స్వల్పనేరగానిశిక్షించి గొప్పనేరస్తుని విడిచెదరాయేమి! ఇదియే నా మీరాజ్యనీతి?

మందా — మాదేశపురాజ్యనీతి యిది. గొప్పనేరస్థుఁడు కొద్దినేరగానిని బంధించుటయే.

సుంద — అయినచో నన్ను బంధింతువా యేమి?

మందా — ఇంకాపరీక్షించుచుంటిరా?

సుంద — అయినచోఁ దాళ్ళేవి?

మందా — మీయట్టివానిని బంధించెడుతాళ్ళు నా చెంగట లేవా!

సుంద—ఓహో! బాహులతలతోనా?

మందా—అట్లయిన సులువుగా కట్టువడెదవుకాబోలు.

సుంద—అంతకంటెసులువుగా నిదివఱలోనే కట్టుబడి యుంటి నెఱుంగవుకాబోలు వినుము. నీయొక్క—

ఉ. చక్కనిముద్దునెమ్మొగము।చారెలమించి కన్నుదోయి, మే
తెక్కగుక్రీవి నెన్నడలు । తీయనిభాషల సొంపునింపు, ల
మ్మక్కయ నెండిరూపుసొగ।సయ్యలికాంచిన నాడుమారుడే
నెక్కనికట్టివైవనను । నీవికకట్టతలంప నేటికో?

మందా—మీరునాకు చిక్కవడిన యట్లె?

సుంద—సందియమా? వంటయింటకుందేలు తెఱగున.

అని యీగతిగా వారలప్రేమాస్పదమును వెల్లడించుకొనుచుండ మందారధాముడచటికేతెంచి సుందరసేనునిజూచి యక్కజమొందెను. ఆహా! యీతడన్నివిధంబుల నాకూతునకుఙ్గా గుదిరినవాడే. ఏమోయనితలంచితి నిదినాపూర్వతపఃఫలమే యని సంతసించుచు దనయతోనిట్లనియె. అమ్మా! వివాహప్రయత్నములు జఱుగుచున్నవి. ఈరేయినే వివాహాదికార్యమునకు తారబల చంద్రబలములు కుదిరినవట. యోగీంద్రులాన తిచ్చినారు. అనివెడలిపోయెను. ఆరేయివివాహము పిమ్మట నిషేకముకూడా జరిగెను. సుందరసేన మందారవతుల యానందము వర్ణింపనలవికాదు. దంపతులిద్దఱేకమతులై నారేయిగడపిరి. వారిశరీరములువేఱయ్యును నొకటిగా నంటుకొనిపోయె. సృష్ట్యాదిమూర్తి-త్రియములోనొకడైన నీశ్వరుడు పార్వతిని

త్యజించలేకయె యొక్క సుముహూర్తమైన కడకర్ధనారీశ్వరుఁడుగా బ్రిబల మనుజులగువా రెంత? ఇదియె మాచదువరులాలోచింపఁదగినసంగతి. ఇట్లాతఁడుజాయతో నత్తవారింట యొకమాసముదినములు గడపినపిమ్మట యోగివరునిచే గల్పింపఁబడిన విమానమున మందారవతి భర్తతోఁ నుజ్జయినికి వెడలెను. అనంగసేనుఁడు కోడలును కొడుకును గారవించి సుముహూర్తమున తనయునికిఁ బట్టముగట్టి తాను విశ్రాంతి జెందెను. సుందరసేనుడు మందారవతితో రాజ్యము ప్రజారంజకముగా బాలించుచు వలసినప్పుడు సిద్ధమునకు భార్యతో విమానముపై వెడలుచు సుఖముగా గాలము పుచ్చుచుండెను. ఆహా! నమ్మి దేవునికొలుచువారి కేవిఘ్నమునయాపదలంటవు సరికదా కోరికలీడేరును.

# హైందవసుందరాంగుల కథలు

## విద్యుల్లతా — రామసింగులు.

హిందూదేశమున నుత్తరభాగమున సింధునదిపై పంజాబను నొకరాజ్యభాగము కలదు. దానికే పాంచలమని మరియొకపేరు. దీనినొకానొకకాలమున ద్రుపదుఁడను నృపాలుఁడు పాలించెను ఈతని తనూజయే ద్రౌపది. ఈమెయే పాండుపుత్రు

లగు ధర్మజ భీమార్జున నకులసహదేవులకు ధర్మపత్నియై భారతగ్రంథరాజములో గొప్పనాయకపాత్రయై కౌరవలనాశనహేతువున ముఖ్యదేవతయై యొప్పినదని చెప్పనగును. ఆదేశమందు పూర్వమున వరుసగా నేడుసంవత్సరములు మహాకరువు సంభవించినది. సింధునదికి ఉపనదులైన జీలము, చీనాబు; రావి, బీయస్, సట్లజి మున్నగు జీవనదులు ప్రవాహములేక నిసుకతిప్పలు బయలుకనుపింపఁ జొచ్చెను. మహావృక్షములు సూర్యకిరణములవేడికి సహింపజాలక నిలువునయెండిపోయినవి. ఈయెండుచెట్లు గాలికి యొకదానికొకటిరాపాడి యందుండుయగ్ని బయలువెడలి తక్కినపాదపములనుగూడ పావకునకర్పించుచుండెను. అడవిమృగములునీరులేక విలవిలదన్నుకొని ప్రాణములను విడుచుచుండెను. మనుజులకు ద్రాఁగుటకు జలములేక బాలురు, వృద్ధులు, స్త్రీలు, పూరుషులొకరొకరిని ప్రేమాతిశయమున గౌఁగలించుకొని జీవములను బాయుచుండిరి. ప్రజలు తమపశుగణంబులకు నీటినొసంగ లేక “మీకుశక్తిగలగిన మేపుకొనవచ్చును మాయభ్యంతరములేదు. మేమెన్నటికిని దగాయిదాచేయువారముకాము” అని వాటియొక్క అట్టులకు గొమ్ములకు ప్రకటన పత్రికలువ్రేలగట్టి సంతకములుచేసి వదలివేయుచుండిరి. అవి అంబాయని నీటికై యఱచి టారుమనిక్రిందపడి గిలగిల కొట్టుకొని యసువులను త్యజించుచుండెను. ఇట్లు క్షామదేవత తన బొట్ట ననేకజీవకోట్లను బెట్టుకొనుచు పాంచాలమును రంగస్థల

ముగా నేర్పఱచుకొని తలవిరియఁబోసుకొని తనయిచ్చవచ్చిన ట్లు నాట్యమాడఁ జొచ్చెను.

అట్టితఱి యాబదివత్సరముల వయస్సునకుమీఱిన నారాయణసింగను నొకరాచవీరుఁడు తనభార్యయగు మానావతి యను నామెను వెంటబెట్టుకొని యిరువది పదునెన్మిదియేండ్ల ప్రాయముగల జనార్ధన రామసింగను నిర్వురుపుత్రులతోను బ్రాణసంరక్షణార్థము పాంచాలమునువిడిచి బికనీరుసంస్థాన గమనోన్ముఖుండై బయలుదేరెను. ఇట్లావృద్ధుఁడు పుత్రద్వయముతో బ్రతుకువెంటనంటి నడువఁ దాముచేరఁబోవు గమ్యస్థాన మొకపూట ప్రయాణమున్నదనగా సాయంతనమగుటచే వారొక మహారణ్యంబు చేరిరి. ఆవనము క్రిక్కిరిసిన మహావృక్షములు కలది దానికిఁ దోడాదినము పూర్తిగ అమావాస్య. ఈ రెండుకారణములచేత వారు ముందుబోవుదారి కానరాకుండిరి. మేఘములు గర్జించినరీతి సింహశార్దూలముల యఱపులు, ఉఱుము లుఱిమినగతి, యేనుగుల ఘీంకారములు పిడుగులుపడినట్లు క్రూరమృగములదాట్లు, అంకెలతోనిండి ఝిల్లికారముతోఁగూడి ఆయడవిమారుమ్రోగుచు భయోత్పాతము గొలుపుచుండెను. అప్పుడు వారలరచేతిని ప్రాణములుంచుకొని యొకరిచేయినొకరుపట్టుకొని యొకగొప్ప తరురాజముక్రింద గూర్చుండిరి. నిద్రబోయిన దమ్మొక్రూరమృగము కబళించునోయను భీతిచేత కనులువిప్పుకొని నల్దెసల పఱికించుచుండిరి. ఇట్లు రెండుయామములుగతించినవి అంతట పెద్దవాఁడగు జనా

HYDERABAD

ర్ధనసింగునకు గుండెయందు దడప్రారంభిం[illegible] శ్రీధర గజవడఁకఁ గొంకరపోయినమాటతోఁ దండ్రితో నిట్లనియె. తండ్రీ! ఇప్పుడుపెద్దగుంటలోదూకినను తీరనంతచలి నన్నాశ్రయించి బాధపెట్టుచున్నయది. పదినిమిషంబు లాలసించితినా నామేనుకొయ్యబారి మాటరాక వాతపూరితమై యమునివీటికి ముమ్మాటికి బోవుటనిజము. అనుచుఁ గూర్చొనినవాఁడు జాపజుట్టునేలపైఁ బరుండెను. ఆమాటలకు నాతనిపాటునకును దండ్రిభయకంపితమానసాంగుఁడై యీయద్దమురేయిని నేమిచేయనగునుదైవమాయని పరిపరివిధంబుల వాపోవఁదొడంగెను. మిగుల ధైర్యశాలియగు జిన్నికుమారుఁ డుత్తరదిశగా దనహస్తమునుజూపి తండ్రీ! అల్లదెపెద్దచితి యొకటిమండుచున్నయది. రండు మీ గేలజంకెదరు. చలికాచుకొనుండు పాంథులారా! యనుతెఱంగున నగ్నిదేవుఁడు తననాల్గుచేతులుచాచి పిల్చునటురున నల్దిక్కులు నాల్కలుచాపి జ్వాలలుప్రసరింపజేయు చున్నవాఁడనెను. నారాయణసింగుధైర్యము తెచ్చుకొని ఆహా! యిది భగవానునియనుగ్రహము. కాకున్ననీనడిరేయిని, మనుష్యసంచారములేని నీకీకారణ్యమున, బ్రహ్మాండమైన నీయగ్నిగోళమేమి? యిదియెవనికల్పితము? తన్నునమ్మినభక్తుల కాపదరానీయకుండవెన్నంటి యదృశ్యరూపముగాఁదిరుగుచుండెడి భగవానుని దయయేని దేవునిపదింబదిగా స్తుతియించుచు దానుజేతులును జిన్నికుమారుని కాళ్లును దల్లిని నడుమునుబట్టుకొనుమని వారాప్రికారము సాయముపట్టి నడుచు నడుమదిప్పును నెట్టకేలకా చితికడకుఁ గొనిపోయిఁ గూర్చుండబెట్టిరి.

ఆపాదవర్ధకుఁ జేరినపదునైదునిమిషంబులకు శరీరమున కాచితి వేడిమి తగిలి చలి బాధతగ్గి యథాప్రకారముగా జనార్దనసింగు కూర్చుండెను. కాని యాతని దౌడలు చలిచే నొక్కకొని విడిపోవనందున నాతఁ డాచితినుండి మండుచున్న నొక కొఱివిని జేతఁ గొని చెక్కలు కాచుకొనుటకై యత్నింపనంతలో నాతనిసుకుమారరూప మొక భయంకరాకారముగా మారి రక్కసియై బెబ్బులివలె బొబ్బరించుచు, పిశాచమువలె నటించుచు, భూతమువలె వికృతముగా నృత్యము చేయుచు, జనకుఁ డనుజ్ఞానములేక జనని యనుభక్తిలేక నమజుఁడనుప్రేమ లేక హుంకరించుచు వారలను మ్రింగుటకు సమీపఁబొచ్చెను. తలిదండ్రులు తమ్ముఁ డొకసెస విచారము మరియొకప్రక్క నక్కజమొందుచు నివ్వెరపడి యాభీకరాకృతిని విలోకించుచుండిరి. ఆరక్కసిరూపధారుఁ డగుజనార్ధనుఁ డొక్కుమ్మడిగా నాకసంబునకు పక్షివలె నెగసి నభోమార్గమంటి వెడలి పోయెను. ఆపోవువానిని తమదృష్టినుండి తప్పిపోవువఱకు గంటిపై రెప్పవేయక తదేకదృష్టితోఁ దక్కినముువ్వురు చూచుచుండిరి. కొన్నినిమిషములకాతఁడు వీరలదృక్పథములనుండి తప్పిపోయెను. పాపము వృద్ధులగు నాదంపతులు తక్కినకుమారుని కౌఁగిలించుకొని యనేకతెఱంగుల విలపింపఁ దొడంగిరి. ఆహా! విధివిధాన మద్భుతముకదా? క్షామబాధ భరింపఁజాలక మరియొకతావున దలఁదాచుకొని కాలము గడుప యత్నింప దలంపున బయలువెడలిన ముదసలి యాల్మగల కెట్టివిపరీతము ఘటి

ల్లినది? యిది యొక యద్భుతవిచారము. ఆకుమారుఁడు చని
పోయినవాఁడుకాఁడు బ్రతికియున్నవాఁడుకాఁడు. నిశ్చయముగ
చనిపోయిన నింతవిచారములేదు. లోకముతోఁ బాటేయని
వారును దుఃఖమును దిగమ్రింగి యూరకుందురు. కాని బ్రతికి
యుండియు తమ్ము నతిక్రమించి పక్షివలె నెగిరిపోవుటచే వారి
విచారము మహాసాగరమై కన్నీటిలోముంచివేసెను. అంత
గొంతసేపటికి చీకటితోసమానమగు దుఃఖమును తొలగించు
టకు వెలుఁగుతోఁదుల్యమైన సంతసము గూర్చుటకు భానుఁడు
దయాద్రినలంకరించెను. ఆబాలభానుని కిరణప్రసారము వార
లపైఁబ్రసరింపగా నదివఱకుండిన మందుడిఁడువడి యొకవిధ
మగు వేదాంతజ్ఞానము వారలనావరించెను. అందుపై బుద్ధిశాలి
యగు రామసింగు తనజనసేవకులతో నిట్లనెను .తలిదండ్రు
లారా! మనకెందులకీవిచారము? సుకుమారుఁడెవ్వఁడు? తండ్రియె
వ్వఁడు? తల్లియెవతె? యొకరికొకరికి సంబంధమేమిటి? నాటక
రంగమున తమతమవేషములనుధరించి కథావలోకమొనరించు
టకై యొకచోటుమిగూడి వారివారి నటనాకౌశల్యము జూపి
పనిముగియగానే రంగస్థలము నుండి నిష్క్రమించునటుల యీ
జగత్తనే నాటకరంగమున మనమందరము నాటకసంఘమును కు
టుంబముగాగలసి మనమెంతకాలము జరుపవలయునో నంతవ
ఱకుఁజర్యలంజఱపి గృహామనేరంగస్థలముననుండి నిష్క్రమించు
చుంటిమి. నటకునకా వేషము ముగియగానే వేరొకవేషముదా
ల్చి మరియొకకథను వినుపించుతెఱంగున మనము మరియొక జన్మ

మెత్తి యింకొక కథవినుపింతుము. ఇందులకై విచారమేల? ఇది లోకవృత్తము. కాకవిచారించినను లాభమేమి? ఇంతకునాతఁడు గతించినవాఁడుకాఁడు. ఇప్పుడెట్టులాకస్మికముగా మనలనువిడిచియెగిరిపోయెనో యట్టులె మరలతిరుగ మనలనాతఁడు కలుసుకొనవచ్చును. అని తలిదండ్రులనోదార్చెను. వారునుచేయునదిలేక నాచితికిపదిగజములలోఁ బ్రవహించుచున్న జిన్నసేలయేటిలోస్నానముచేసి తిరుగపరిశుభ్రవస్త్రములను ధరించి బికనీరుసంస్థానదిశగా మరలప్రయాణమును సాగించిరి.

జరాభరదుఃక మొకవంక. పుత్రశోకాభరమికొకవంక క్షుత్పిపాసావ్యథ మరియొకవంక. ప్రయాణబడలికయనేబాధ వేరొకవంకనావహించి యీవృద్ధదంపతులను శవాకృతులుగ నొనరించెను. రామసింగు కౌమారదశయందున్నవాఁడు కావున నంతగానొగచెడి యుండలేదు, ఇట్లాముప్పురు నిర్వీర్యులై రొకరోజులో ముగించవలసినప్రయాణము రోజున్నరలో ముగించిరి. అనగా బికనీరుపురముచేరిరని యర్థము. నారాయణసింగు రాజపుత్రుఁడగుటచేతనుఁ గొప్పవంశమునకు జెందినవాఁడగుటచేతను, పౌరుషశాలియగుటచేతను, జేయజాచి నెవరినినర్థించి యెఱుంగడు. ఆపట్టణరాజవీధినుండి పోవుచునాపురగోపురసౌందర్యములను, వీధులవిశాలతయు స్త్రీల ముస్తీబు, రస్తాలమధ్యగల జిత్రవిచిత్రములగు జలయంత్రముల సోయగము. విద్యుత్తుదీపస్తంభముల శృంగారము విలోకించుచు మెల్లమెల్లగా బోవుచుండిరి. హాయిగాభుజించి యొకరత్నకంబళ

ము పై గూరుచుండి చక్కనిపండుతమలపాకులను నున్నమురాసుకొనుచు జోకలునమలుచు విడియమును వేసుకొనుచు నిర్మలముగ నిర్విచారముగ వీధినిబోయెడి వింతవింతసంగతులువిలోకించుచున్న నొకవణిజుండు దాసగుప్తుండను సార్థకనామధేయముగలవాఁడు వీరలవిలోకించి చేరఁబిలిచి ముసలివానితో నిట్లనియె. ఆర్యపుత్రా! ఉత్తమక్షత్రియసంజాతా! మిమ్మునుగాంచ మీరొక గొప్పరాజవంగడమునకు జెందినట్లు పొడగట్టుచున్నది. మీయవస్థనెంచగా దుఃఖభారమునుమోచుకొనుచు నరుదెంచుచున్న తెరంగున గన్పట్టుచున్నయది. ఇప్పుడుమీయాకారమునెంచ దూరప్రయాణముచే బడలుటయేగాక సరియైన నాహారపానీయములులేక డస్సినటులున్నవారు. సరిగానిప్పటికి రెండుజాములు ప్రొద్దెక్కినది. కాఁబట్టి మీరలువిశాలమగు నాయింటవంటచేసుకొని హాయిగనింతప్రసాదముభుజించి విశ్రమించుఁడు. మీకుకావలసిన వంటసామగ్రినంతయు జేకూర్పనాభటుల నియమించెదనని వారినివేడుకొనెను. వారును దాదాపుగా పట్టణముమూడువంతులభాగము నతిక్రమించివచ్చినవారు. కాని యింతటిచల్లనిమాట వారలతోఁబలికినవారులేరు సరికదా? ఏపూరనియునుగూడా ప్రస్తావించియుండనందున జనార్ధనుఁడు వల్లెయని యంగీకారభావము సూచించెను.

అవ్యాజకరుణారతుండగు నావణిజుండు దగ్గరనున్న నౌకరునకు వారినిఁజూపి లోనికిఁగొనిపోయి కావలసినసామాగ్రినొసంగి యింటికివంటకువీలగుగృహమును విడిదియిమ్మని యాజ్ఞా

పించెను. వెంటనేయాబంటు వారినివెంటబెట్టుకొని లోనికిఁగొని పోయి యజమానుని యానతిచొప్పున నన్నియునమకూర్చి యిచ్చెను. వారువంటచేసుకొని భుజించి బడలికతీరుటకై కొంతసేపు పక్కవాల్చిరి. సాయంతనము నాలుగుగంటలకా వర్తఁకుడు వారినిక్షేమసమాచార మరయుటకై వారుండుతావున కేతెంచెను. జనార్ధనసింగు తనయందుచూపిన గౌరవమునకా వైశ్యశిఖామణిని కొంతసేపుస్తుతియించి పిమ్మట తామింటనుండిబయలుదేరి యీకోమటియింట చేరువరకు తానుబొందినయిక్కట్టులనుదెల్పుచు దనపెద్దకుమారుఁడు రాక్షసరూపధారియై నభోమార్గమంటిపోవుటదెల్పి పట్టరానిదుఃఖమున గోలుగోలుమని భార్యాసమేతుఁడై వాపోయెను. జాలిగుండెగల వైశ్యుడు రాచకుమారునిశోకముగుంది డెందంబున నయ్యదిడిందుపఱచి వారితో నిట్లనియె. రాజా! ఏల? యీలీలబేలవై విచారించెదవు? మీకునుమీపెద్దకుమారునకు ఋణముతీరినది. పూర్వజన్మఋణసంచితముచేతనే దారాపుత్రుల సంబంధముకలుగును ఆఋణముచెల్లగనే యెవరిదారినివారుపోవుదురు. ఇదినైజము.

కం ఋణబంధముచే బశువులు
తనయులు, దారయుగృహములు। తారొక్కనుభువి, నా
ఋణమువసరిల్లగనవియె
చనుగా తమదారిఁగొని వి। చారమదేలా?

(సుందర సునీతి)

కావున మీరలాతనికై విచారింపకుఁడు. ఆతనుగతించి
నవానిలో లెక్కగావేసికొనుఁడు. ఒకవేళనాతఁడా రక్కసిగూ
పముత్యజించి తిరుగనరాకృతితో మీవద్దకరుదెంచిన మరల
మీగర్భమునాయర్భకుఁడు జనించినవాఁడేయగు. అయినదయి
పోయినది. మించినదానికిచింతించుట మీబోటిబుద్ధిశాలురకు
చితంబుగాదు. చావుపుట్టుకలుజీవులకు ప్రకృతిధర్మములు.
ఇటులనే మేలుకీళ్లు, లాభనష్టములు, సుఖదుఃఖములు మున్న
గునవి యొకదానికొకటి జతగానుండును. చావనునది దేహ
మునకుఁగలదుగాని యాత్మకులేదు. జీర్ణగృహమును విడిచి
మంచిగృహమందు మనుజుఁడు ప్రవేశించినగతిగా జీర్ణదేహ
మునువిసర్జించి మంచిదేహములో నాత్మ చేరును. తనయుఁడె
వ్వఁడు? తండ్రియెవ్వఁడు? మనమొదటికినందనులమై యానంద
పడిచితిమో! యొదటమనకై కుందుచుండిరో? మనమెందరికై
కుందవలయునో? భూమిపై మనుష్యజన్మయే యొకచింత. తరు
వాత పెద్దవాఁడగుటొకచింత. తరువాత ఆలను గుదికర్రనుఁ
దగిలించుకొను టొకచింత. ఆపైనబిడ్డలను జంఝాటమున
దగుల్కొని సంసారాంబుధిలోఁబడి మునుఁగుచు దేలుచునీదా
డుబాధ మితిలేనిచింత. ఈసంసారవ్యామోహమునజిక్కి త
త్పోషణార్థము చేయుదురంతములవలన గలుగు దుష్కృతఫలి
తమెన్నిజన్మలకైనా దీర్చలేనిబ్రహ్మాండమైన చింత. రాజా!
చింతించిచూడగా జన్మయంతయు చింతలదొంతరగా గనుపించు
చున్నయది. ఇంకనావంతను నీచెంతనుండిదూరముగాబారదోలి
యుదరపోషణార్థమై కర్తవ్యమూహింపు మనివచించు నై

శ్యపుంగవునకు నృపపుంగవుఁ డిట్లనియె. మేమీపురమునకు
గ్రొత్తవారము మాకీపురముక్రొత్తది. మేమెవరిని యాశ్రయిం
చవలెనో తెలియదు. మాయవసర మెవరికివలయునో తెలి
యదు. అవ్యాజకరుణారసము మాపై బ్రవహింపఁజేసి మమ్మా
దరించినభంగి మాకెచ్చటనైనా మంచియునికిజూపించి ప్రవే
శపెట్టించగలందులకుఁ గోరుచున్నాను. జన్మమెత్తినదాది గొ
రులచెంగట చేయిజాచియెఱుఁగను. సుమారు రెండువందలయె
కరములభూమికి పసతిదారుఁడను. ఆభూమిసేవ్యమునకుదగిన
మంచియెడ్లు. దున్నపోతులు, నాగళ్ళు పాలికాపులు వారిపై
నలుగురుద్ధారులు. సాలునకు నూరుగరిశలధాన్యము పండించు
వాఁడను. నాపొలము అజమాయిషీ నిమిత్తము వెడలినచోగుఱ్ఱ
ముపైదిరుగుటయెకాని కాలినడకయెఱుంగను. పాడి పంట స
మృద్ధిగనుండెడిది. అట్టిది గ్రామదేవతప్రవేశించి నాకనులయెదు
టనే ఒక్కదినములో నెద్దులనన్నిఁటిని పాలికాపులను బొట్టపె
ట్టుకొనుటచే సహింపఁజాలక నెక్కడిసొత్తునక్కడవిడిచి నల్వు
రము కట్టుబట్టలతో నిలువెడలి వచ్చినారమని విచారింపఁదొడఁ
గెను. వణిజుఁడు. ఆర్యా! విచారించవలదు మీముఖవర్చస్సు
నుబట్టియే మీరొకయున్నతవంశీయులని బుద్ధిశాలియగు మా
యేలిక ప్రతాపసింగుమహారాజు గ్రహించగలఁడు. ఆతఁడు
బహునీతిశాలి. ప్రజలను తనశరీరమువలె చూచుకొనువాఁడు
తఱచు రైతుల కష్టసుఖములుయోచించి తగినసదుపాయములు
చేయువాఁడు. భరించలేనిపన్నువేసి యాస్తినిజప్తుచేయించి తన

ధనాగారము నింపించుకొనువాఁడుకాదు. ఆతనికి స్వంతసేవ్య
ములేదు. స్వంతసేవ్యముగలరాజు, వర్తకమేముఖ్యముగా బరి
గణించి ప్రజలనుపాలించురాజు వీరలిరువురు ధనాకర్షణకే
యత్నింతురుకాని ప్రజాసౌఖ్యముకోరరు. వారల కలిమిలేము
లెంచక పీల్చి పిప్పిచేయుదురు. ఆకారణమున రాజునకు ప్రజ
లకుమధ్యగల యనురాగముపోయి ద్వేషముసంభవించును. అం
దువలన కొన్ని రాజ్యములుపేరుకీర్తులులేక నశించును. స్వం
తవ్యవసాయముగలరాజు తనభూములకే ముందుగానీరెక్కించు
కొనుతలంపున రైతులకునీరుపోనీయక కట్టవేయును. దానిపై
రైతులకు రాజునకు పోరాటముకల్గును. అందు రేఁడుబలవం
తుఁడుగాన రైతులనుతననౌకర్లచేఁగొట్టించియో తిట్టించియో,
గెంటించియో మఱేగతినో యవమానపఱచును. దానిపై ప్రజ
లకీర్షజనించి యందరేకమై తమయేలికను యమపాలికనుపు
దురు. ఇఁకవాణిజ్యశక్తిగల ప్రభువుకథ వినుఁడు.

బలరామసింగు కథ.

రాజా! ఈబికనీరుసంస్థానమునకే మూడుతరములక్రిత
ము బలరామసింగను రాజశ్రేష్ఠుఁడు పరిపాలించుచుండెడివాఁ
డు. ఆతనికిద్రవ్యాకర్షణమం దత్యాశకలవాఁడు. పెద్దమొత్త
ముగ ద్రవ్యసంపాదనకు మూలము వాణిజ్యము. పోవుటకు
నదియేకారణము. అనియెంచి తనధనముపోకుండగను కొద్దిపెట్టు
బడిమీాద విస్తారముగా ధనమార్జింపనెంచి తనదేశములోనిట్లు
ప్రకటించెను. ఈసంస్థానములోబండిన ధాన్యము రాగులు

చోళ్ళు మున్నగుసేగినుస్సైనను సంస్థానసరిహద్దుదాటి యమ్మకమునకుబోయిన ప్రతిపదార్థముమీద నూటకియాంబదిరూపాయలు ఎగుమతిపన్ను. పై సంస్థానమునుండి తమసంస్థానమునకు నేదినను వచ్చినను నూటికియాంబదిరూపాయలు దిగుమతిపన్ను. ఈప్రకారమునిర్ణయించి తనరాజ్యసరిహద్దునకు రస్తాలలో సుంకమువసూలుచేయుటకు గేట్లనేర్పాటుచేయించెను. దానిపై నా దేశములోపండినపంటవిదేశమెగుమతిలేక ధరనాసిగిల్లి పండినయూవత్తు సరుకు నిల్వైయుండెడిది. ఆసమయమందిరాజు పదిరూపాయలుకిమ్మతుగలవస్తువు అనగా ధాన్యము రాగులు గోధుమలాది బస్తా నొక్కటికి రూపాయలుచొప్పున యూవత్తు సరుకు కొని విదేశములకంపి లాభముపొందుచుండెడివాఁడు. విదేశవస్తువులు తనదేశమునకుదెప్పించి భరింపరానిసుంకము కూడచేర్చి ప్రజలకువిక్రయించి దానివలన లాభమును బొందెడివాఁడు. రెండువిధముల ప్రజలకుబాధగలిగియుండెడిది. కొద్దిసంవత్సరములకు నారాజ్యమందలి జనులతిదరిద్రులై భార్యమెడలందుగల పుస్తెలుసహా తెంచి రాజునకర్పించెడుగతి వచ్చినది. ప్రతిసంవత్సరము భూమిగుత్తకూడ పోటీలుపెట్టించి హెచ్చుచేయుచుండెడివాఁడు అనవసరమైన ఆక్టులు రూల్సు ప్యాసుచేసి యేదో విధముగ ధనమునుప్రజలనుండి లాగుకొనుటకు యోచించుచుండెడివాఁడు ఆహా! ద్రవ్యాకర్షణగలరాజు ప్రజలసుఖ

మోచుఁగా? ప్రజలసుఖమెంచిన ద్రవ్యమెట్లువచ్చును? దానిపై ప్రజలకు ప్రభువుపైన నీర్షణ హెచ్చినది. దానిపై వారలు మన సైనా యీరాజ్యమందుండవలె లేదా యీప్రభువైనారాజ్య భ్రష్టుఁడుకావలె నని యెంచి రాజాజ్ఞలనుమన్నింపక తిరుగుబాటుకావించిరి. అందుపై రాజు వారలనుకాల్పించుట, కారాగారములయం దుంచుట, తనదేశమునుండి వెడలద్రోయుట మున్నగు కార్యములొనర్చుటకు బ్రారంభించెను. దానిపైఁ బ్రజలుమరింత చెలరేఁగి రాజునకుఁ బ్రతీకారమొనర్చుటకు సమయమునిరీక్షించుచుండిరి. ఈసంగతి యీచెకసీగుసంస్థానమునకుఁ జుట్టునున్న నితరసంస్థానపుప్రభుత్వ తెలిసెంగిరి. అందులో మిగుల బలాఢ్యుఁడును న్యాయశాలియగు సింహబలసింగు అనగా ప్రస్తుతప్రభువగు మాప్రతాపసింగు ముత్తాత జాడ్పురజమీందారు దండెత్తివచ్చెను. ప్రజలుతటస్థులై యుండిరి. రాజుతండ్రివంటివాఁడు. ప్రజలుబిడ్డలువంటివారు. రాజునకు బ్రజలకు మధ్య వైరము తండ్రికిఁగుమాళ్ళకుమధ్య వైరమువంటిది. అనగా నదికుటుంబవైరమనియే యెంచవగును. ఎప్పుడైతేనొక్కకుటుంబములో గలహమువచ్చునో యిరుగుపొరుగుకుటుంబములవారు తండ్రిపక్షమునో కుమాళ్ళపక్షమునోచేరి రెండవవానిని నొంచకమానరు. ఇది నైజము. ఏమంటిరా? ఆలాగుచేరుట వారల స్వలాభముకొఱకొకటి రెండవది తమకంటెహెచ్చుగా నైశ్వర్యమనుభవించువారల నడుగంటద్రొక్కుట. ఈకారణములచే బిలువనక్కఱలేకయే కలుగఁజేసికొందురు. ఆయుదా

హారణముగా సింహబలసింగు ప్రజలపక్షముచేరి బలరామసింగునునులువుగా బట్టుకొనెను. తలుపు తెఱచియున్న నింటిలోఁబ్రవేశించుట యెంతసులువో తటస్థుడైయున్న బ్రజలమధ్య రాజునుబట్టుట యంతసులువుకదా? కాని ప్రజలకోరికపై బలరామసింగును నొకయంతఃపురమునసుంచి రాజమర్యాదలకు లోటు రాకుండఁగ గౌరవముకాపాడుచు నాతఁడుజీవించినంతకాలము జాగ్రతగా గాపాడెను. ప్రజలుమొదటనే సింహబలసింగుతోఁ దమకక్రమముగావేశిన వృత్తిపన్ను, ఎగుమతిదిగుమతులపన్ను తీసివేయుట, యిప్పుడేశాశ్వతపన్ను యెన్నఁటికిని హెచ్చించని పద్ధతిని తమభూములకువిధించుట యీషరతులకంగీకరించిన బ్రభువుగానంగీకరింతుము లేనిచో మిమ్ములనుద్రోసివేసి ప్రజాప్రభుత్వముగా మార్చుకొందుమనిరి. అందులకు ప్రజలకోర్కెనుచెల్లించుపద్ధతిని సింహాసనమధిష్ఠించెను. నాటవోలె నేటివరకు ప్రజారంజకముగా తరతరములనుండి పాలనము జరుగుచున్నది. కావున వాణిజ్యశక్తిగల ప్రభువులచేతిలోని రాజ్యముసుఖతమముగా నుండదు. వారలకుధనమే ప్రధానము. ధనార్జనయందాశగలరాజు ప్రజలనుపీడించును. దాన వారికి సౌఖ్యముండదు.

ఇదినాల్గవతరము మాప్రతాపసింగుతో, నాతఁడుమమ్ములను కన్నబిడ్డలతెఱఁగున గారవించును. నేను వారలకుఁ గావలసిన రత్నములు నగలు సరియైనవిలువకొసంగుచుందును. వారితాతముత్తాతలనుండి మాతాతముత్తాలనుండి యొకేనమ్మ

కముగా కాతాజరుగుచున్నయది. నేనురేపుప్రొద్దుట మొనిమి దిగంటలకు వారియాస్థానమునకు సుమారు వేయిరూప్యములు విలువగల రతనాలనత్తునొకదాని కొనిపోవుచుంటిని. మీరునాతో మీకుమారుఁడగు రామసింగును బంపించుఁడు భగవాను నిదయయుండిన రాజానుగ్రహము కలుగకొంత యున్నతపదవు వచ్చుకొంతయని వైశ్యుఁడువచింప జనార్దనుఁ డంగీకరించెను.

మరునాడు రత్నవర్తకుఁడైన దానగుప్తుఁడు రామసింగునువెంటఁగొని విలువగల రత్నయుతమగు నగలతో కోటకు వెడలెను. ఈతనికి రాజాంతఃపురమునకుబోవుట కడ్డేమియు లేదు. బహరీపహరుకలకు, అందుచేసీతనిని నీతనితోనున్న రామసింగునుకూడ దావారికులు పోవలదని నివారించియుండ లేదు. ఆతఁడు రాజకుమారునితోఁ దానంతిపురిలో మామూలుగా బ్రతిదినముకూర్చుండెడిహాలులో రత్నకంబళముపై గూర్చుండెను. ఈనరపాలునకు విద్యుల్లతయను కుమార్తెగలదు. ఈయనుపదారునత్సరములు కలది. పేరునకుదగినట్లు శరీరకాంతికలది. సంగీతమున అపరసరస్వతి యనదగును. తమభాషయందు మంచిపాండిత్యముకలది. మిగులపొడగరి. సన్ననిసలాకుగతిగా నుండును. ఈయనుజనని మీరాబాయి నలుబదివత్సరములు ప్రాయముకలది. పండుతమలపాకులవంటి శరీరము, కాటుకకన్నులు, నుగ్గునుగ్గుల కురులుకలిగి పొట్టియైయొకమాదిరి స్థూలశరీరముగలది. అధ్యాత్మతత్వజ్ఞానము కలది. నిరంతరము

విష్ణుపదసేవారత. వీరటిరువురు షాహుకారువచ్చి కూర్చుండగనే యాతనిచెంతకరుదెంచి వారునుగూర్చుండి యాతనివద్దగల క్రొత్తక్రొత్తనగలనుజూచుట వాడుక. వాడుకప్రకారమిద్దరు సాహుకారును సమీపించిరి. అతఁడు వారలరాకగాంచి తనవద్దనున్న రత్నాలనత్తునుదీసి యొసంగెను. నత్తునందుకొనుటలో విద్యుల్లత రామసింగునుజూచెను. ఆక్రొత్తపూరుషుని యీబిత్తరివిలోకించినంతనే చిత్తముతత్తరింప నత్తునుచేతనుండి జాఱవిడిచి, చేష్టలుదక్కి చెక్కులుచెమర్పయొక్కుమ్మడి జెప్పవాల్పక నక్కుమారునివంకదృష్టినిల్పి యట్లైనిలువఁబడెను. క్రిందబడిననత్తునుమీరాబాయియందుకొని లతా! యేమియీకలత? కేలనున్నముక్కర నేలవిడిచితివియని కూఁతువంకవిలోకింపనామె తనమాటవినక తదేకదృష్టితోఁచూచు భూపకుమారుని యీమెకూడ గాంచెను. కాని వయఃసుమీఱినది వయోసుఖముచాలభాగ మనుభవించినది. తత్త్వజ్ఞానమెఱింగినది యగుటచే వెంటనే తనదృక్కుక్కుమారునిదెసనుండి మరల్చుకొనెను. ఇంతలో భూకాంతుఁడు షాహుకారుచెంతకరుదెంచి మించుతీఁగపగిది ప్రకాశించుచున్న రామసింగునుతిలకించి యీతని సౌందర్యాతిశయమునకును, శౌర్యాతిశయముతోఁ గూడిన ముఖవికాశమునకును విశాలవక్షమునకును, నాజానుబాహువులకు నక్కజపడి యీవర్తకునితో నిట్లనియె. ఓయీ! యీతఁడెవఁడు? నీతోఁరాగతంబేమి? నీకీతఁడెట్లుపరిచయుఁడు? అని ప్రశ్నించెను. సమయమువచ్చునా? యీరాకుమారుని చరితమా

రాజునకు మనసుకలుగులాగున నెఱింగింప తలంపుగలశెట్టి మొ ట్టమొదటనుండి తావిన్నకథావిధానమంతయు పూసగ్రుచ్చిన తెఱంగున విన్నవించెను. అంతభూకాంతుని యంతరంగముచిం తల దొంతరలతో నిండిపోయెను.

దయార్ద్రహృదయుఁడగు పాఘుఁడాకథవిని సింగుతో నిట్లనియె. నీకిప్పట్టుననుండియె యింటివెచ్చము; అంతఃపుర క్షే మము, చిల్లరనౌకర్లపై యాజమాన్యమిచ్చినాడను. అతిజా గ్రితగా నడచుకొమ్ము. నెలకుముప్పదిరూయిలు వేతనము. శే బవళ్ళిచ్చటనే యుండవలెను. మజ్జనభోజనాదికృత్యములు మా హవేళియందే నేర్పాటుచేయించెదను. నీయోగ్యతనుబట్టి నిన్నభివృద్ధికిదెచ్చుభారము మాయది. అనివచించి యాపుడ మితేఁడు వెడలిపోయెను. ఆశనివెన్నంటి మీరావిద్యుల్లతలు కూడా నిష్క్రమించిరి. రామసింగునకా భూపసింగునివచనము లంతరంగమున సంతోషతరంగమునలె నుప్పొంగఁజొచ్చెను.

పిమ్మట వతేఁడును సింగును వెంటఁగొని యింటికేగి భూకాంతునివచనంబులు మానవతినారాయణసింగుల కెఱింగిం చెను. నారాయణసింగు కుమారునిసేవకావృత్తికిఁ గొంతతఁడ వు చింతాక్రాంతుండై ( జీవనాధారమునకు వేఱుమార్గములే నందున నోడఁబడి కానిమ్ము దైవమిూదారిని చూపినవాఁడు. మాదినములుబాగుండిన రాజానుగ్రిహముకుదిరి హెచ్చుదశకు రానమ్ముకదాయని మనసునుతృప్తిపఱచుకొని వణిజునితో

నిట్లనియె. ఈనట్టివానినభివృద్ధికిఁ దెచ్చుభారమునీపై నునిచినాననఁగా బేహారిమహాబాగని తలయూచెను.

రాజానతి శిరసావహించి రామసింగు జాగ్రతతోఁ దన నియామకపు కృత్యములు జఱుపుకొనుచు పుడమిఱేనికి కుడి భుజముగా నుండెను. రాణివల్ల అమితదయను రాజకూఁతు వలన నింతంతనరాని ప్రేమయునుగూడా సంపాదించెను. రాను రాను రాకుమార్తె యగువిద్యుల్లతసింగునకు ప్రేమలతగాను సింగు విద్యుల్లత కాంతరంగిక మిత్రుఁడుగాను మారిరి. ఇట్లిఱువు రొకరినొకరు విడువలేనంత స్నేహితులైరి.

భూకాంతుఁ డొకనాఁడు తనపరివారముతోఁ గాంతారమునకు వేఁటకై వెడలి తిరుగఁ దాముందుగా వచ్చుటలోఁ దననగరశ్మశానవాటిక మార్గముగుండాహాయముపై రయమున నరుదెంచుచుండెను. రాత్రి తొమ్మిదిగంటలైనది. ఆశ్మశానమున నుండి యొకఆర్తధ్వని యాఱేని కిట్లు వినుపించెను. మహనీయులారా! దాహమధికముగా నున్నయది. మరణబాధ సహింపలేకయున్నాను, దయామయులగు నెవ్వరైనా దయతో మంచినీటి నొసంగి ప్రాణము రక్షించుట కర్థించుచున్నాను. అనెడి రోదనము వినిపించెను. నరపాలుఁ డాయార్తారవము వచ్చుచుండినదెస విలోకింపఁగా నొక పూరుషుఁడు కొఱుతవేయఁబడి విలవిలఁ దన్నుకొనుచు బాధనొందుచుండెను. ఎకిమీఁ డాయెకిరింతను నొక్కయుపలింపు పదలింప

తెప్పపాటులో నొక్కగంతున నంతఃపురప్రాంగణమునకు వచ్చి చేరెను.

ప్రతాపసింగుఁడు గుఱ్ఱమునుండి డిగి రామసింగును పిలిచి ఓయీ! శ్మశానభూమియందొకఁడు కొఱుతవేయఁబడి దాహమునకుఁ దాళఁజాలక నీరములకై కేకలు వేయుచున్న వాఁడు నీవు తక్షణమే జలంబులం గొనిపోయి యాయపరాధి కొసంగి కాపాడి వెంటనే నాకాసంగతి తెల్పుమని యాజ్ఞ యిచ్చెను.

రామసింగు మహాప్రసాదమని రాజాజ్ఞను శిరసావహించి యొక్కకలశంబుతో జలంబులం గొని యామొలికి మెట్టచేరి కొఱుతపైనున్నవానివైపున కేగుచుండెను. ఆనేరస్థునకు సమీపముగా నొకబేల తల విరియఁబోసుకొని కూర్చొని గోలపెట్టుచుండెను. ఆమె మిగుల యొయ్యారికత్తె, మంచినడివయస్సునందు కలదు. ఎక్కడయుండవలసిన యంగపుష్టి యక్కడకలదై యుండుటవల్ల నాపల్లవపాణి యంగసౌష్ఠవమతిమనోహరముగా నుండెను. మిగుల మెత్తయినది. ఆయంగనను రామసింగు మొదట దయ్యముగా భావించి చయ్యనమొలనున్న కైజారును పైకిఁ దీసి దక్షిణకరమున గుప్తముగా బట్టి సమీపించి నీవెవతెవని ఝుంకారముగాఁ బ్రశ్నించెను. ఆమె నాయనా! ఆగసికపై బాధనొందుచున్నవాఁడు నాప్రాణనాథుఁడు, మిగుల దాహపీడితుఁడై యున్నవాఁడు. నాయర్థశరీరుఁడగు నాతని విడువఁజాలక మగనితో బాటు మగువ

కదేలోకమనుగతిగా నీతని కాచుకొనియుంటిని. ఆతఁడు గతాసుఁడు కాగానే వానితో సహగమన మాచరించుటకు సంసిద్ధురాలనై యుంటిని. ప్రస్తుతము దాహశాంతి గావింప మీచేతనున్న జలంబుల నొసంగుఁడని ప్రార్థించెను. రాకుమారుఁ డాపురుషుని చెంతకేతెంచి నీరు నొసంగ యత్నించెను గాని యాతఁడు మిగుల యెత్తగు కొఱ్ఱుపై నుండుటచే సాధ్యపడక నుపాయ మరయుచుండెను. అది యీయువిద గ్రహించి నాయినా! నీభుజాంతరమున నన్ను నిలిపితివా యీ వారియాతనికిచ్చి ప్రాణరక్షణ చేసెదనని వచింప సింగు వల్లె యని యామె కోరికప్రకార మట్లు నిలుపుకొనెను. ఆమె యాజలపాత్ర గొని యానేరస్థుని వదనముచెంత బెట్టునట్లభినయించెను. కొంతసేపటి కానేరగాని రోదనము తగ్గినదికాని సింగు భుజములపై నొడలిపైన రక్తము మాంసము ప్రవాహముగాబడుచుండుటకు సహింపక నఱ్ఱెత్తి పైకిచూచెను. ఆతనికినాతి భూతమువలె గనబడుటయెగాక యపరాధిశరీరమందలినెత్తురుకండలనూడఁ బెఱికి తినివేయుచున్నట్లు గోచరించెను. ధైర్యశాలియగు సింగు కంగారుజెంది ఓసీ! రాకాసి! యీచీకాకుపనియేమిటియని కేకవేయుచు నాకామినిమణికాలిని కరమునబట్టి క్రిందకువిసరువేయునంతలో నాయింతి యంతరిక్షమార్గమున కెగసిపోయెను. ఆమందయానపాదమందలి బంగరునందియమీభూనందనునికరమందు చిక్కువడెను. భూపకుమారుఁ డీకథను భూపునకెఱింగించుటకై యింటికేగెను.

సింగు నృపాలుపింహునకడకరగి జరిగినవృత్తాంతమంత యునవిస్తరముగావిన్నవించియూరకుండియ నొసంగెను. భూజాని దానినిగైకొని తనజాయయగు మీరాకును, తనతనూజయగు విద్యుల్లతకుజూపి వారలకొసంగెను. వారలాబంగరుటందియను జతయుండెను జేయింపదలంపుతో నానగరమందలి యగసాలి వారినిబిలిపించి చూపింపగా వారలెగాదిగా చూచిరేకాని యొకరును చేయుటకు సాహసింపరైరి. ఆయందె కాంచననిర్మితమై నడమనప్పుడు ధ్వనించుటకుగాను లోనగుళ్లగానేర్పఱచి యందు నవరత్నములు నింపఁబడియుండెను. దానికతుకెచ్చటను కనుపించుటలేదు. దానివంపుయొక్క వొడుపు, కుదింపు పలకలయందు కాంచి రాణితో అమ్మా! యిదిదేవతాంగనలు ధరించునది. మనుజులమగుమావల్ల నెట్లగునని వెడలిపోయిరి.

ఆయందెనువిద్యుల్లత యానందముగా గాంచుచు రేఁబవలు దానినివిడువక కాలుంచుకొనుచుండెను. ఇట్లు నెలదినములు గడచినపిమ్మట నాపురమిత్రునిపట్టి యొకనాడాసింగును నొంటరిగాగలసుకొని ఆర్యపుత్రా! దీనిజతయందెను గొనివచ్చిన నీకునర్ధాంగినగుటయెగాక నీరాజలక్ష్మికిగూడఁ యర్ధాంగిగాచేయించెదనని హెచ్చరించెను. అందులకా నృపనందనుఁడానందపరవశుఁడై మీజనకునియాజ్ఞయైన నీప్రోత్సాహబలముచే నొకత్రుటిలోదేగలనని కలకలనవ్వుచు పలికెను. అప్పుడాకప్పురగంధి తనయప్పకడకేగి మనోభీష్టమును వెల్లడించియెట్లో యంగీకరింపచేసెను,

ఆదినముకూడా యమావాస్య. సింగుతనయంతరంగ కోరికలుప్పొంగ భీతాంగములేకయే రుద్రభూమికి వెడలెను. మున్నందియనుగోల్పోయిన మందయాన యారాజనందనునకు గోచరించెను. ఆతఁడు కృతపరిచయుఁడు గాన నాతలిరాకుబోఁడి చెంతకరుదెంచి తనకార్యమును నివేదించెను. అందులకా సుందరాంగి చిఱునగవుతో మామందిరమున కేతెంచిన నీకా యందెను గూర్చుటయెగాక నానందసముద్రమున నోలలాడించెదననగా రానందనుఁడుముదమంది యంగీకారసూచనగా శిరఃకంపముచేసెను. వెంటనేయావాల్గంటి యాపోటిబంటుకరము గొని మింటికెగసి హిమాలాయాచలమునగల తనయింటికి కను ఱెప్పవేయునంతలో వింతగాఁజేర్చెను.

ఈతనిరాకకై నిరీక్షించుచున్నదో యనునటుల రాక్షసాంగనకూఁతురు విలాసవతియనుపేరుగల జవ్వని విలాసముగా బైటసవరించుకొనుచు, రాజహంసకరణి యొయ్యారముగానడచుచు నేత్రకంటితో నారాజకంఠీరవుని గాంచుచు నానందము వెలిబుచ్చుతెఱంగు చిఱునగవుమోమున తుఱంగలింప బంగరు కలశంబునజలంబులంగొని యాటేనిపాదకమలంబులంగడిగి తనపయ్యెదచెఱంగున తడియొత్తెను. "కృతపరిచయురాలుగతిగానీతలిరాకుబోఁడి నాకుపచారంబొనరించుటకు గతంబేమి? నాయందనురాగముననా? లేక మోసగింపుతలంపుననా? యసురలమాయలు తెలిసికొన హరునకైనా తరమా? యూహింపనేనెంతటివాఁడను? దైవవిధిదాట తరముకాదుకదా?" యని లోలోననెం

చుచు నవ్వించుబోడి మంచితనమునకు, నెంచరానిసౌందర్య మునకు. నించువిలుకాని బాణసంచయప్రహరణములకు వంచి తుండై నిర్జీవప్రతిమయుల యూకుటిలకుంతలచూపిన పీఠముపై నాశీనుండయ్యెను. తరువాత విలాసవతి చెలిమికత్తియలతో నాతనిం గొనివచ్చి పన్నీటస్నానముం జేయించి మంచివస్త్రముల కట్టించి పిండివంటలతో భోజనము పెట్టించెను. తానుకూడ యెదురుగాగూర్చుండి భుజించుచుమాటిమాటికి మోమోటమువలదని పరిహాసించుచు నవ్వించుచు వానితో గులాసగా భుజించెను. తర్వాత విడియము నొసంబున నానృపపుత్రుని తనసౌధాగ్రభాగమందలి యొకగదికిం గొనిపోయి పడకకుర్చీపైం గూర్చుండబెట్టి తానెదురుగా మరియొకకుర్చీయందు దాసీతయై తమలపాకులచిలుకలందించుచు నిట్లువచించెను. రాజా మీయూరునందలి చోరులకీరీతిగా బరిచర్యలుసలుపుదురాయని ప్రశ్నించెను. సింగు కాకేమి మానసచోరునకు ధీరకాంతలిట్టివింత సపర్యలనాదరించుటకలదు. అయితే మీరలిప్పుడుమానసచోరులా? మానగచోరులా? యని విలాసవతిపరిహాసింప రాజు "నీవేయుద్దేశముతో నాకుపచరించుచుంటివో యాయుపచరణాను సరణముననుం దగినచోరుండనే" యాసంగతి నన్నడుగనేల? నీయంతరంగమేసాక్షి. విలాసవతి మేమెవరమో మీరెరుంగుదురా? మీరలసురులు, దైతేయులని యెఱుంగనా? యని యవనిపుడాడుచుండ నాయండజయాన మానసిదిండ్లమని తలంచవేమియని గుభాలునలేచి యొకయుపొముడియందు గూర్చొని చుబుకముం

టి పరిపరివిధముల చుంబించి యొక్కనిట్టూర్పు విడచెను. నరవరుఁడు పరవశుండై చైతన్యముతప్పి యాకుర్చియం దటులనే కూర్చుండియుండెను. అంతట అమ్మా! సాయంతనమైనది వింతగ కై చేసి ముస్తీబుచేయుటకు నీచెలిమికత్తెయలు తత్తరపడుచున్నారురమ్మని కేకవినఁబడెను. అంతవిలాసవతి యోకాంతుఁడా మనశృంగారరంగమెంత రసాభాసురంగముగా మారినది? నాయారముగాపై కథరాత్రియందు పర్యంకముపై జరుగబడునని లేచి వెనుకకు దిరిగిచూచుచు వెడలిపోయెను. సింగా చెంగటనున్న హాయితోఁటకు షికారుగా వెడలెను.

రాత్రిపూట రాకుమారునకు షడ్రసోపేతముగా భోజనముపెట్టి తనశయనగృహమునకుబంపి తల్లికి నింటకృత్యములు తోడ్పాటునకు సౌధమునుండి క్రిందికేతెంచెను. ఈమెజాగుచేయుచున్నకొలది మనోవికారము హెచ్చుచుండెను. కొంతసేపటికామందయాన దేహమునఁగల నానందమును పొందుపడసీక డిందుపఱచి తొందరతొందరగానడచి యోసుందరాకారా! మాయందెను దొంగిలించినందులకు నిన్నుబంధీకృతునిగా జేయమని మదంబయాజ్ఞ యిచ్చినది. దీనికేమివచించెదనన రామసింగిట్లనియె. సుందరాంగీ! బంధనసామాగ్రితో నేగుదెంచిప్రశ్నించిన నేనేమనందు ననివచింప నావద్ద నేమున్న దని జవాబిచ్చెను. ఒప్పులాడి! చెప్పెదవినుము. నాఁగలనుబంధమున బాహులతలను లతలతోఁబంధించి, నునుబంటను కాచెక్కులను కాటువఱచి, నీయహంకృతిదీఱునటుల బంధముననో ఆబంధముననో

అనుబంధముననో సంధించిన నిన్నుకాదని మందలించువారె వరు? తప్పని నిందుంచువారెవరు? మనకథచదివి యానందించని వారెవరు? ఈచందమునవచించెడి రాచందమామను నాచందన గంధికవుంగిటంగాని కేళీవిలాసముగానాడించెడి పూలచెండు గతిమారు శరకేళిలోనోలలాడించెదను. అవురా! మగువలకు పురుషులపై మనసుకలిగిన మనుష్యురు లేకున్న తనుమాడెవరు. ఈతతినాతఁడు పదునైదుదినంబులు చేతోమోదముతో నా తెలిగంటెనికూడి కాలముపుచ్చెను.

ఒకనాఁడాపూఁబోఁడి సుద్యానవనమందు తనతో శృంగారముగా వేడుకతో నుండగా నిదేసమయమని సింగిటులవచించెను. చెలీ! నీకేళీవిలాసమునందునక్కి మాయేలిక యానతి మఱచితిని. ఇప్పుడైనను నాయందు దయయుంచి రెండవ యండె నోసంగవా? అనఁగానే యానాతి భూపతి యొడిని వ్రాలి, ప్రియా! నన్నీయెడ శోకవార్ధిని ముంచి వెడలెదవా? పురుషులెంతకఠినచిత్తులు? నీవు నాకపరిచితుఁడవైనను నీయందలి గలప్రేమానుబంధమున గదా పరిచితనై పరిచర్యలొనర్చుచు నీతోనే లోకమని వీకచెందిన రాకాసుధాంశను విడనాడిపోవుటకు నీడెంద మేలాగున పొందుపడినది యని గోలెత్తి యేడవ నారంభించెను. రాకుమారుఁడు కొంతవఱకు మారుత్తరమీయలేక డిల్లపడి యూరకుండి తుద కిటులనియె. చెలీ! దైవసాక్షిగా నామాట వినుము. క్షితిపతి మ్రోలజేసిన నా ప్రతినప్రకార మాయండె, నాతనికొసంగి, యాతని కూఁతు

నలన మెప్పువడసి, పదివందిచే సెభాసనిపించుకొని తిరుగ పదునైదుదినములలో నీసరసనుచేరి సరసముతో శృంగారరస సరస్సున దేలి యాడింపకున్న సరసిజనాభుని పాదమాన పూజ్యులగు మజ్జననీజనకుల పాదమాన, నీయానయని యామె చుబుకమంటి దీనావస్థ బతిమాలెను. విలాసవతి ధైర్యముఁగొని యానందముతో బంగరందియనిచ్చి దానికిఁ దోడు సహస్రదళములు గల హేమపద్మమునుగూడ నొసంగి దేవా! ప్రతిపూర్ణిమయు మావాళ్ళ్యల కారుద్రభూమిని తాముండిన మాయంబ మిమ్ములను గొనిరాగల దిదియె సాంకేతికమని వచించెను. రామసింగు తన రాణువలన నొప్పిదమొంది రక్కసియత్తగారి సహాయమువలన తృటిలో భూతటమున మునుపటి చోటున వ్రాలెను.

సింగుప్పొంగి యంతరంగముతో నంతిపురముజేరి తాఁ దెచ్చిన యందెనొసంగి బంగరుతామరపూవునుకూడా దేని చేతికిచ్చెను. ఆతఁడదిగని యద్భుతమంది తననందిసికిని సుందరికిని జూపించెను. వార లదిగొని సంతోషస్వాంతులైరి. రాకుమార్తె సింగుమీఁది కోక యపాంగదృష్టిని విసరివైచి చిఱునగవున నాతని హృదిని యానందసంద్రమున నోలలాడించెను.

మరునాఁడు ధరాధిపు డాస్వర్ణకమలమును సభాస్థలికిం గొనిపోయి మంత్రిసామంతాధికారులకుఁ జూపగా వారదిగని యబ్బురమందిరి. ఆసరసీరుహమునకుఁ గలసహస్రదళములు, కాడ, యందలి దుద్దు మేల్మిబంగారము. దుద్దునందలి గింజలు

రత్నములు కలదై యతిసుందరముగా నుండెను. సభాసదు లందరానందముగా నృపనందనునితో నిట్లనిరి. ప్రభూ! ఈకమలము దేవాలయములో దేవతాసాన్నిధ్యమందుండతగి నది దీనితో విష్ణువును మంచిసీటను చిలుకరింపనగు. శివుని నభి షేకింపనగును. మీయిష్టదైవతమగు సూర్యాలయమందలి సూర్యుని కలంకరింపనగునని వచించిరి. రాజందుపై మీరు చెప్పినది నామదిని గల యూహ మొకటియే యైనది. కాని మనవద్ద కలది యొకటియేకదా? యేదేవునకు దీనినర్పించవను? యని తలంచుచుంటిననగా, దగ్గరనున్న రామసింగు దేవా! తమ యానతియైనచో నిట్టికమలములు, నేమోయగలనంత మోపును తెచ్చి సమర్పింపగలనని యుత్సుకముతో వచించెను. రాజు సింగుయొక్క ధైర్యసాహసములు, సౌందర్యాతిశయము, లౌ దార్యగుణము లెరింగియుండుటచేతను, తనకూతురిచిన్న వాని యందు కన్నునైచియుండుటచేతను, హృదయమునందుగల యభిప్రాయమిట్లు వెల్లడించెను. రామసింగూ! నీవుపలికినప్ర కారము కమలములుతెచ్చి నామదిరంజింపఁజేసితివా! నాపుత్రి కను నీకునిగాజేసి నారాజ్యమున కధీశునిగా నొనరింతునని ఈ సభ్యులెదుట వాగ్దత్తముచేయుచుంటినని హెచ్చరించి మరియు నిట్లుపలికె. యౌవనమున రాజ్యభారమువహించి ధనమార్జిం చినగతిగా నీవృద్ధాప్యమున భగవానునియారాధించి పుణ్యమా ర్జించవలెనని మదీయయిాప్సిత మనసభ్యులెల్ల రుత్సాహము

తో గరతాళములమూలమున తమయుత్సాహమును వెల్ల డించిరి.

వారముపది దినములకమావాస్య వచ్చెను. సింగురాజునడ సెలవుకొని శ్మశానవాటికకుం జేరగా నిదివఱకే యాతనిరాకకై తత్తరపడుచున్నరాకాసి యత్తగారితనికరమంటికొని మింటికెగసి నభోమార్గమున తనయింటికింగొనిపోయి తనకూంతుచెంత విడిచెను. అతికౌతుకముతో విలాసవతి పతిని బాహువలతో జెరివేసుకొని, గడ్డముపుణికి ముద్దుకొను చిట్లనియె. ప్రాణప్రియా! నాకీపదునైదుదినములు పదునైదుమహాయుగములుగా నున్నయవి. ఆహారము నీరయిపోవుచున్నది. హృదయమందు సహింపరాని యావేదనబయలు వెడలినది. వేయేల మీరానతియొసంగిన ప్రకారమీదివసంబున మీరలు దర్శనమీయకున్న మీవన్నెలాడి త్రిదివంబునలంకరించునని . ముమ్మాటికి మీరలునమ్మవలసినదే. ఇంకమిమ్ములను త్యజించి యుండనోప, తామిట యిల్లుఱకముండెదరో లేదా నన్నుమీతోగొనిపోయెదరో? రెంటిలోనెద్దియైన గావలెను గానియింకనీ వాల్గంటి యొంటరిగానుండజాలదు. ఉండలేదు. అని భాష్పపూరితలోచనయై యాతనిపాదములందు వ్రాలెను. అటులవ్రాలిన మత్తకాశినిని తనరెండుచేతుల నువ్వెత్తుగానెత్తి, కన్నీటినియుత్తరీయముచేం దడియొత్తి, హృదయమునహత్తుకొని, చిత్తము రంజిలునట్లుగా వచించెను. ఇంతీ! నన్నుంగూర్చి నీవెంతవలవంతనొందితివో నేను నీకంటెవేయింత లధికంబుగా నిన్నుగూర్చి

వలవంత నొందితిని. నిన్న విధిగా రేపు రాబోవుచున్న పున్నమి నాఁడు మా కన్నవారింటికిఁ గొనిపోయెదనిఁక ప్రసన్నవదనవు గమ్మని బిగ్గ గవుగలించి బుగ్గలు ముద్దుగొనెను. దానితోఁ దేఱినముఖము గలదై స్నానపానాదులచే నాతని తృప్తిపఱచినంతటే రాతిరియం దలపు మాఱాటములో గలగకుండుటకై యధరామృతము దనుపుచుండెను. ఇట్లు పదిరెండుదినములా మనసతితో మన నసామ్రాజ్యమున సుఖముతో గాలముబుచ్చి యొకనాడు మచ్చికతో నిట్లనవించె. బోటీ! ఆరాత్రి నరుడు నాపైఁగల గాఢమగు ప్రేమచే నొసఁగిన బంగరు తామరపద్మమువంటి పద్మ ములు వలసియున్నవి. మీయింటనుండిన నిప్పింపుము లేనియె డల వాటియొక్క తావెఱిగింపు మనియెను. అనుడీకిచేడియ గడ గడ వడంకి తడఁబడిననుడులతో బుడమిపతి కిట్లనియె. దేవా! ప్రాణాపాయమగు కోఱిక కోఱితిరే. అవిమాచెంత నున్న మీస్వంతమె దానికై ప్రయత్నమక్కఱయే లేదు. అవి యీనగరమునకు మధ్యభాగమునగల కోనేటియందు కలవు. అది యొకయరమైలు చతురముగలది దానియందలినీరములు. కేవలము బంగారురంగేగాక బంగారమె. అందలిసంచరించు మీలు, తాబేళ్ళు, ఎండ్రికాయలాదిగా గలవి, నాఁచు పాఁచి పద్మములు, కలువలు మున్నగు దినుసులు రంగునబంగారముగా నుండుటయెగాక కఱగించినను బంగారమె. ఆకొలనికిచుట్టు కలకలలాడు దివ్యభవనంబులు రాజుయొక్క యంతఃపుర మా త్రనిషిద్ధద్వారము కలదు. నాగ లేమఱక నాసరసును రేయింబవలు

కాపలాకాయుచుందురు. విద్యుజ్జిహ్వుఁడనుపేరుగలరాక్షసరాజు దీమహాపట్టణము. అతనిపేరుచెప్పిన పిల్లలుకూడ భయమున్న నేడ్పుమానెదరు. చండశాసనుఁడు. మీరందుప్రవేశించితిరా తిరిగిప్రాణముతో రాజాలరు. దయయుంచి యీయత్నము మానవలసినదిగా నమస్కరించుచున్నానని పాదములపై వ్రాలెను. అంత తనపాదములపై లతాంతగుచ్ఛమువలె వ్రాలిన యింతిని యమాంతముగాలేవనెత్తి మోముపై ముంగురులునవరించి ద్దంపుచెక్కులు ముద్దాడి యిట్లనియె. మందయానా! నాకుపిరికిమందు పోసెదవేమి? యిందీవరాక్షుడువచ్చిన నేననిలో వెనుకంజవేయువాఁడనుకాను. నీమానిసిదిండ్లకా జంకువాడను. రాకాసిమూకలను చీకాకుపఱచి యాకాశమునకు పేకజువ్వలగతి నెగుఱవేయనా? విద్యుజ్జిహ్వుఁడేకాడు వేయిజిహ్వలుగల యాదిశేషువ్వునైనా లెక్కచేయనిని యామించుబోఁడిని మంచముపై బరుండబెట్టి యినుపగుదినొకదానని కరంబునదాల్చి జెట్టివలె కోనేటికి వెడలిపోయెను.

తనమాటలు సరకుచేయకనరగిన మనోహరునిపైగల నరతిచే యామెఱఁగుబోడి పఱపునపొరలుచు విచారసాగరమునమునింగి కంటికిమింటికి నేకధారగా నేడ్చుచుండెను.

భీషణరోషమానసుండై కాసారముచెంత కేగెను. దానికిచుట్టు దానికలంకారమో యనినటుల కాంచనసౌధరాజములు, ప్రతిసౌధముపై జెపజెపలాడుచు నెగురుచుండెడి తెల్లని

ముఖమాల ధ్వజములు, ప్రతిద్వారముకడ చిత్రవిచిత్రములైన విద్యుత్దీపకంబములు కలవు. స్త్రీ పురుష వివక్షతలేక నందరు కలసిమెలఁగుచుండిరి. ఈకోనేటిదరిని సాయంకాలము హాయిగా గాలిననుభవించుటకుఁ గూర్చుండుటకై కట్టబడిన చలువరాతిసోపానాలు కలవు. ఆచెఱువునందలి నీరములు, పుష్పములు, నాఁచు మున్నగునవన్నియు బంగారమగుటచే నాకస్మికముగా జూచువారికి పసుపుకలిపిన కొలనులాగుండెను. అల సించిన మోసము రాగలదని సింగు సోపానములగుండా కాసారమునదిగి తనబాహుద్వయముతో మోయగల హేమపద్మములను బెటికి కట్టగాగట్టునంతలో "ఓరో మనుజాధమా! దొంగా! గజదొంగా! యని కేకలువేయుచు, రాకాసిమూక లొక్కుమ్మడిగా వచ్చెను. వచ్చినవారిని పెచ్చుపెటిగి పేర్లకుందునటులు తనచేతగుదియతోఁ జచ్చునటుల జావగొట్టుచు సింగుచెలరేగి యల్పమృగములను సింగము నఱుమాడునట్లు నఱుమాడుచుండెను. వచ్చినవారు చచ్చుటయెగాని మచ్చునకొక్కఁడైనా మిగులుటలేదు. గరాసులరాజైన విద్యజిహ్వుఁడువిని వెంటనే రొుక్కగంతుతో నాభూకాంతుని సమీపించి, యోతుంటరీ! యీకొంటెతనపు పనులేమిటి? నాకంటఁబడి తిరుగప్రాణములతో నాతమ్మికంటఁసహాపోఁ మనుజాధముఁడగు నీవనెంత? నీవుభోజ్యమువు. నేనుభోక్తననగా నాకు నీవాహారమవు. ఇదిగో నీచట్టలుచీల్చిపొట్టయందలిపేగులుతీసి రొమ్ములో నంజుకొనెద. డమని హుంకరించి సింగుపై గలబడెను.

సింగుశరీరమున కావేల్పుగొంగ తేనిశరీరము తాకుట తోడనే రక్కసాకృతి పోయి చక్కని నరాకారమును దాల్చెను. తోడనే యాంతనికి పూర్వజన్మస్మృతి జ్ఞప్తికి వచ్చెను. అంతట భూకాంతుని గాఢాలింగనము జేసికొని తమ్ముఁడా యెన్నిదినములకు నిన్ను మరల గంటిని. నాడుచలికి నద్దమరేయి మంటఁగాచుకొని మింటికెగిసిపోయిన నీసోదరుఁడను జనార్ధనసింగును. జ్ఞాపకమున్నదా యని ప్రశ్నించెను. రామసింగు వెంటనే యగ్రజసింగుపాదములపై వ్రాలి కంటినీటితో నాతనిపాదములను కడిగెను. అన్న లేవనెత్తి తమ్ముఁడా గుందనేమిటికి? మనతలిదండ్రులు క్షేమమా! మీరెచ్చటికిచేరిరి? యిచ్చటకు రాగతంబేమి? ఎక్కడభూలోకము? ఎక్కడరక్కసులపురము? నీకీకమలములతోఁ బనేమిటి? యనియడిగెను. నాకథంతయు విస్తరించి చెప్పుట కొక్కపూటపట్టును. నారాకకై విలాసవతియను రక్కసిపట్టి కొట్టుమిట్టులాడుచుండును. దయగలదేని దానినెలవునకు వెడలుదమని యర్థించెను. విద్యజిహ్వుఁడు భటులనుపిలిపించి యీహేమముకములు గట్టగాఁగట్టి నాభర్మసౌధరాజమునునుచి నాతనయుండగు నగ్నిజిహ్వుని నచ్చటికి వెడలవలదని చెప్పుమని తాను సింగుతో వెడలెను.

విలాసవతి తనపతిరాకకై విలాపించుచు మంచిపై బొరలుచు గోలెత్తుచుండెను. చీఱనేలనుజీరాడుచుండెను. కంచుకము చించబడెను. తొడవులు సడలిపోయెను. కబరి గుబురుగాజి

క్కువడెను. కాటుకగంటినీటిచే చెక్కులు నల్లబడెను. అట్టిప్రియురాలిచెంగటకు సింగరువెంచి యుంగనా? యిబ్భంగివిచారసాగరమున క్రుంగనేల? నీప్రియుఁడిదే వచ్చినాఁడనగనే యామచ్చకంటె పెచ్చుపెరిఁగియుండిన ప్రేమచేఁ బుచ్చడీకము మఱచి నెద్దియు సవరించుకొనకుండ మంచముమండి ఘరీలున లేచి దరహాసితవదనయై బిరాలున కౌఁగలించుకొనియెను. ఆరంగము చూచువారలకొక వింతగానుండెను. అనురాగమున నదికదా? కోపలాంగి నేజయశీలుఁడనై తిని. మీరాజు మాయన్న. నాతఁడు మనవాకిట సోఫాపై నాసీనుఁడై మీయమ్మతో ముచ్చటించుచున్నవాఁడు నీకాకథావిధానమంతయు తర్వాత విశదీకరించెదను. మనమీపూట మాయన్నయింట విందారగించవలయునని యామెను తొందరపెట్టెను. ఆమె యొడలందలి భూషలు సవరించుకొని ధరించిన చీరను రైకను సరిచేసుకొని కురులుదిద్దుకొని యాతనివెంట నరిగెను. ఆవిద్యుజ్జిహ్వుఁడు తనతల్లివలన రామసింగుభార్యయగు జనార్ధనసింగనియును, శాపవిమోచనమై తిరుగమానిసిరూపముదాల్చెనని చెప్పి కూఁతునాతనికిం జూపి నమస్కరింపఁజేసెను. మరదలను దీవించి యత్తగారిసహితముగ తమ్ముని మరదలిని వెంటబెట్టుకొని యశ్వశకటమున తన సౌధరాజమునకుఁ గొనిపోయెను.

వారచ్చట మూఁడుదినములు విందారగించుచు నానందముగాఁ గాలముపుచ్చిరి. అగ్నిజిహ్వునకు బట్టాభిషేకము

జేసి భార్యయగు రూపవతితోఁ బెరుగఁబడున్నైన దినములలో వచ్చెదనని చెప్పి తమ్మును మరదలు వెంటరా మింటితెఱగంటి యొకగంటలో బికనీరుపట్టణ మొలికిమెట్టలోఁ దిగిరి.

హేమతామరపుష్పముల మోపును నృపాలునియంతఃపురికంపి తలిదండ్రులనుజూడ భార్యాసహితుఁడై యన్నగారితో సింగువారలనివాసమున కరగిరి. వృద్ధాప్యమందున్న జననీజనకులు తమపెద్దకుమారుని చూడగనె వృద్ధత్వమువదలినదాయనుగతిగా తటాలునలేచి కౌఁగిటనదిమి బోరుననేడ్చిరి. ఇదివిని తత్క్షణము పురజనులు బరుగెత్తుకొనివచ్చి యుదంతమెఱింగి సంతసించిరి. కోడలత్తమామలకు నమస్కరించి దీవనపొందెను. వారలాప్రాట హాయిగా కాలము గడపిరి.

ఈహేమకమలములకట్ట రాజుకడకుఁ గొనిపోఁబడెను. రాజు, రాణి, రాజకూఁతురు మిగులనాశ్చర్యము బొందిరి. నరపాలుఁడు సభాస్థలికామోపును గొనిపోయి సభ్యులకుజూపెను. వారందరు నానందపడి యానృపనందనునకు మీనందని నిచ్చి పరిణయముకావించుట మంచిదని వారలువచించిరి. రామసింగు జనార్ధనసింగుతో రాజసభాభవనము జొచ్చెను. వచ్చినరామసింగును రాజు గుచ్చికౌఁగిట నీధైర్యసాహసములకు మెచ్చితి నీకిచ్చినవరము చెచ్చెరరేపే సాగించెద నీతఁడెవఁడని వచించెను. అతఁడు మాయన్నయనియును మున్నమిన్నం

టి రక్కసినైమె యొగసిపోయినవాఁడనియును, రాక్షసరాజై తాఁ గమలములు తెచ్చిచ్చిన పురాధిపతియనియును తన్నుగాంచ గనే శాపోపహతుఁడై నా వెంటవచ్చెనవియును, నీకమలములువా నియొక్క కొలనులోనివని వచించెను. రాజు జనార్ధనసింగును గూడా గౌరవించి యుచితాసనమునఁగూర్చుండ నియమించి యిట్లనియె. సభ్యులారా! నేటితో నాయిక్కట్టు తీరినది. బలవీర్యసంపన్నుఁడు నాకల్లుఁడుఁగా దొరికినవాఁడు. వానికిదోడు రక్కసులజోడు చుట్టము. కావున నింకభయములేక శత్రుకంటకమై రాజ్యమునిరాటంకముగా పాలనజరుగు ననియెను. అందరు వల్లెయని కృతజ్ఞతాసూచనకు కరతాళములు వైచిరి.

మరునాడు రామసింగు విద్యుల్లతలకు పరిణయమైనది. తండ్రియగు నారాయణసింగు తల్లియగు మానవతికి యిక్కట్టులుతప్పినవి. విలాసవతి విద్యుల్లత పాదములపైఁబడి నాకు గూడా నీపతియందు ప్రేమభిక్షపెట్టమని ప్రార్థించెను. సింగు వలనవిద్యుల్లత నీమెచరితము, గౌరవమెరింగినది కాన అక్కా నీవుముందుదానవు. నేను వెనుకటిదానను. నీస్వాతంత్ర్యముకాఁ బడిన సొత్తులో వాటానీదయగలిగిన నాకిచ్చుటకుమారు నన్న ర్థించుటన్యాయమా యని, యామెను కౌఁగలించుకొని గౌరవించెను.

ప్రతాపసింగు శుభముహూర్తమున నల్లునికిరాజ్యాభిషేకముచేసి తానుభార్యతో భగవతార్చనలతోఁ బ్రొద్దులు

పుచ్చుచు నారాయణసింగు మానవతులను నుచితమర్యాదలతో వమతోనుంచుకొనిరి. జనార్ధనసింగు పన్నెండుదినములు తర్వాత తమ్మునివద్ద అత్తమామలవద్దతలిదండ్రులవద్ద కూర్మిమరదండ్రివద్దసెలవుగొని తానువారమున కొకసారి యిచ్చటికివచ్చి యందరిక్షేమ మరయుటకును, వీరలు తనపురమును చూడదలచి నప్పుడు వచ్చుటకునియమించికొని మింటికెగసి వెడలిపోయెను. తమకురాకాసులపుర మేగవలెనన్న తనయత్తనుతలచినంతనెయామె నంతరిక్షమార్గమునవచ్చి రాజుకూతును తనకూతును నల్లుని తీసుకొనివెళ్ళి సురక్షితముగాగొనివచ్చుచుండెను. సింగు, యిద్దరంగనలతో హాయిగా జనరంజకముగా రాజ్యమేలుచుండెను. ఈతనియన్న రాక్షసరాజగుటవల్లనీతనిరాజ్యముపైదండెత్తుట కెవరకిని జంకుగా నుండెను.

హైంధవసుందరాంగుల కథలు

మొదటి భాగము

సంపూర్ణము.

లలితా ప్రెస్, రాజమండ్రి.

ఓం.

శ్రీమహా గణాధిపతయే నమః.

శుభమస్తు. అవిఘ్నమస్తు.

# హైందవసుందరాంగుల కథలు.

ఉ. ఇందు ముఖ్యోద్దేశము, నీతికులయందున వ్యాప్తి పొం
పొందిన దైవభక్తి, రహి చెప్పరు మాటల యుక్తిపాలులో
ముందఱవిచ్చు చూపు పీలు సేవని యోగ్యత శక్తులాదిగా
హైందవసుందరాంగుల కథాళి గతింపఁ గ్రహింపవలెనుగా.

కౌను 1/8 సైజున 100 పుటలు చొప్పు నమూనా మాసములకొకసారి వెలువడును.

సంవత్సరమునకు నాలుగు పుస్తకములు) మార్చి, జూన్, సెప్టెంబరు, డిశెంబరులలో వెలువడును.

సంవత్సరము చందా. **1-4-0**

పోస్టేజి మేమే భరింతుము

వేంకటరమణ అండుకో. రాజమండ్రి.

తూర్పు గోదావరి.

# హైందవ సుందరాంగుల కథలు

నోరూరెడి శృంగారము! తన్మయత్వమొసంగెడి భక్తి!

మధ్యమధ్య మనోహరమగు పద్యములు.

అనర్గళ ప్రవాహమగు గద్య.

చూడండి! చదువండి!! ఆనందించండి!!!

క్రౌను 1/8 సైజున నూరుపేజీలకు తక్కువకాకుండా చక్కని భాషతో మృదుమధురమగు శైలిని యచ్చటచ్చట పద్యములతో గూడిన గద్యరూపకమైన యపూర్వమగు కథలు ముద్రింపబడును. హిందూదేశమందలి సుందరాంగుల వర్ణనలు, వారలయద్భుతసాహసములు. వారల పాతివ్రత్యమును గాపాడుకొనుచు నందరియందున ప్రేమజూపుచు నాపదలనుండి తమ ప్రాణప్రియులను, గాపాడి వారలతో హాయిగా గాపురము సేయుట. వారల దైవభక్తి, మాటలయందు యుక్తి, భర్తలయెడలరక్తి, సమయమువచ్చినప్పుడు చూపెడు శక్తి, యతి చమత్కారముగా, నతిరమ్యముగా, నతియద్భుతముగా, నతి గూఢముగా వ్యక్తీకరింపబడును. మధ్యమధ్య శృంగారరసము వెల్లివిరియునటుల చిన్నచిన్న నాటకముల సంపుటములు. ప్రేమజాబుల సంపుటములు ముద్రింపబడును.

సంవత్సరము చందా. పోస్టేజితో రు 1-4-0. మాకు చందా చేరగానే వారికి పుస్తకములు పోస్టుఖర్చులు మేము భరించి యందచేయగలము. లేదా మొదటిసంచిక రు 1-9-0 లకు, వీ. పీ. చేయుమని వ్రాసిన ఆలాగున వీ.పీ. చేసి తక్కిన మూడుసంచికలు తర్వాత పంపించెదము. చందాదారులు కాని వారు వారలుకోరు సంపుటము రు 0-6-0 రొక్కముగాని పోస్టులేబిల్సుకాని పంపించిన పోస్టుఖర్చులు మేమేభరించి పుస్తకములందజేసెదము.

నోటీసు:— మాకథలు చదివినవారలొసంగిన యోగ్యతాపత్రిములిందు ముద్రింపఁబడును.

అడ్వరుటైజు చౌకరేట్లకు నేయఁగలము. అడ్వరుటైజుమేటరు పంపించిన చార్జిసంగతి తెలియఁజేసెదము.

☞ చందాదారులను చేర్చువానికి మంచికమీషను యియ్యఁబడును. వివరములకు వ్రాయుఁడు.

వేంకటరమణ అండ్ కో., రాజమండ్రి.

## శ్రీయుత అయినాపురపు సుందరరామయ్యగారి

| నాటకములు | | నవలలు | |
|---|---|---|---|
| 1 లాలుగోహరు | రు 0-5 | 1 హంసయాన | రు 1-0 |
| 2 గులేబకావలి | 0-08 | 2 పద్మిని | 1-0 |
| 3 పసందుబకావలి | 0-6 | 3 మీరాబాయి | 1-0 |
| 4 బంగిన్‌బకావలి | 0-8 | 4 స్వప్నకుమారి | 1-0 |
| 5 ప్రతిజ్ఞాపాలనము | 0-6 | 5 ధనార్జన | 1-6 |
| 6 ప్రతిజ్ఞాయాపనము | 0-6 | 6 ఏమకాలితన్ను కుడిచెంపముద్దు | 1-0 |
| 7 వాసంతిక | 0-5 | 7 ఈతడునామగడు ఆతడునాకూతురుమగడు | 1-0 |
| 8 మువ్వజిత్రి | 0-8 | 8 సుందరసునీతి | 1-0 |
| 9 శ్రీకృష్ణవిలాసము | 0-6 | 9 పుష్కరమహాత్మ్యము | 1-0 |
| 10 గర్వభంగము | 0-4 | | |
| 11 ప్రేమజాబులు | 0-6 | | |

మాపుస్తకములు కొనువారికి పోస్టేజిలేదు. మేమే భరింతుము. కావలసిన పుస్తకములకయ్యే ఖరీదునకు పోస్టు లేబిల్సుగాని లేక మనియార్డరుగా సొమ్ముగాని, పంపినవారికి సదరు పుస్తకములు పోస్టుద్వారా అందజేయు జవాబుదారిమాది.

వేంకటరమణ అండుకో.,

రాజమండ్రి.

# లక్ష్మీకవచము

వలయు కోరిక లీను ఘటములో అమోఘము!



వలసిన కార్యసాఫల్య మొనగూర్చుటలో అద్భుతము !!

పరీక్షయందుత్తీర్ణులు కాగోరుచున్న విద్యార్థులకు ప్రత్యక్షసరస్వతి. ఉద్యోగములేక సల్లాడువారికి జనికల్పించుటయందును కోర్టువ్యాజ్యములలో దగుల్కొని బాధపడువారిని గెల్పొందించుటయందును, దారిద్ర్యసాగరమున మునిగి దరిగానక దుఃఖించువారిని లక్ష్మీప్రసన్నులుగా చేయుటయందును; గొప్పకల్పవృక్షము. సంతానములేక చింతించు దంపతులకు సంతానమొసంగి వంశోద్ధారకులను లాలించు చింతామణి. వేయేల! ఏకోరికతో నిది ధరింతురో ఆకోరిక సమకూర్చుటలో నిశ్చయము. ఈకవచము దైవోపాసకులచే బీజాక్షర సంయుక్తమై లక్ష్మీస్తోత్రము నలరారునట్లుగా గల్పింపబడినది. దీనిని ధరించి, వలసిన కార్యసాఫల్యములు పొందినవారలిచ్చిన యోగ్యతాపత్రములను, దీనిని ధరింపవలసివచ్చినప్పుడు మీరుచేయవలసిన పూజావిధానము, లక్ష్మీస్తోత్రముగల పత్రము మీ కగ్గరు కవచముతో బంపబడును.

నోటు:- లక్ష్మీస్తోత్రముతో గూడిన బీజాక్షర సంయుతమైన ఈ కవచము పంచలోహనిర్మితమై మేలిగాలిపోకిన బలము చెడకుండా యీ పనసాలతో వేజాగాచుట్టి ధరించుటకు వీలుగానుండులాగున కొండిలతోను, చక్కనిపట్టుదారముతోను సమర్పబడి యున్నది. వెల రు 1-4-0 మాత్రమే. డిటో వెండిది 1-12-0

లక్ష్మీకవచ నిలయం, రాజమండ్రి.